జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 12 సంచిక 120 విశాఖపట్నం గురువారం 14 జనవరి 2021 8 పేజీలు వెల : 5.00




## రైతుల ఇంట ఆనందాలు వెల్లివిరియాలి:జగన్



అమరావతి,జనవరి 13, ప్రజాపాలన : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలందరికీ భోగి, మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. బుధవారం ఆయన ట్విటర్ వేదికగా స్పందిస్తూ.. “ రాష్ట్ర ప్రజలందరికీ భోగి, మకర సంక్రాంతి శుభాకాంక్షలు. మన సంస్కృతి సంప్రదాయాలకు,సొంత గ్రామాల మీద మమకారానికి, రైతులకు ఇచ్చే గౌరవానికి ప్రతీక సంక్రాంతి. పండుగ సంబరాలతో తెలుగులోగిళ్లు శుభాలకు, సుఖసంతోషాలకు నెలవు కావాలని,రైతుల ఇంట ఆనందాలు వెల్లివిరియాలని ఆకాంక్షిస్తున్నాను” అని పేర్కొన్నారు.

## కోడిపందేలపై కరోనా దెబ్బ



అమరావతి,జనవరి 13, ప్రజాపాలన : ఏటా ఖాకీపై కోడి గెలిచింది అనేమాట వినిపించేది. ఈసారి సంక్రాంతికి కో‘ఢీ’, కోవిడ్ అనే చర్చసాగుతోంది. పోలీస్ ఆంక్షల నడుమ సంక్రాంతి మూడురోజులు కోడిపందేలు నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. అయితే మునుపెన్నడూ లేనివిధంగా ఈ ఏడాది కోడిపందేలకు కరోనా వైరస్ కూడా సవాలు విసురుతోంది. సంక్రాంతి మూడురోజులపాటు నిర్వహించే కోడిపందేలపై ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆధారపడి వందలాది కుటుంబాలు జీవిస్తుంటాయి. కోడి కత్తులు తయారు చేసేవారు, కోడి పుంజులకు కత్తులు కట్టేవారు, పందేల కోసం బరుల ఏర్పాటుకు కూలీలు.. వందలాది మందికి ఉపాధి దొరుకుతుంది. కేవుల్ (కమిషన్) తీసుకుని ఏర్పాట్లు చూసే నిర్వాహకులు ఈ మూడురోజుల కోసం ఏడాదంతా ఎదురుచూస్తారు. కోడిపందాలు, పేకాట, గుండాట, కోతాట జీవనోపాధిగా మలుచుకున్న అనేకమందికి ఆ మూడురోజులు పండుగే. దీనికితోడు కోడిపందేలు, కోతాట, గుండాట బరుల వద్ద పెద్ద ఎత్తున స్టాల్స్ (తాత్కాలిక షాపులు) ఏర్పాటు చేస్తారు. కూల్ డ్రింక్స్ షాపు నుంచి సిగరెట్ షాపులు, పలావు సెంటర్లు, కోడిమాంసం పకోడి దుకాణాలు, ఇతరత్రా మాంసాహారాలు దొరికే హోటళ్లు, అల్పాహార కేంద్రాలు పెద్ద ఎత్తున ఏర్పాటు చేస్తారు. ఇందుకోసం స్థలం అద్దె, అనుమతి ఇచ్చినందుకు నిర్వాహకులకు రోజువారీ చెల్లింపులుగా పెద్ద మొత్తాలు ఇస్తుంటారు. ఇలా ఉభయ గోదావరితోపాటు పలు జిల్లాల్లో వందలాది కుటుంబాలకు ఉపాధి, వేలాదిమందికి జూదకాంక్ష, లక్షలాదిమందికి కనువిందు కలిగించే కోడిపందేలకు ఈసారి కోవిడ్ పెనుసవాలు విసురుతోంది.

**సంక్రాంతి సందర్భంగా నేడు కార్యాలయం సెలవు.. కావున రేపు పత్రిక వెలువడదు. పున:దర్శనం శుక్రవారం**

## అనవసర విషయాల్లోకి దేవాలయాలను తీసుకొస్తున్నారు:డీజీపీ



అమరావతి,జనవరి 13, ప్రజాపాలన : ఆంధ్రప్రదేశ్‌లో ఆలయాలు ఆపదలో ఉన్నాయన్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని, సత్యదూరమని ఏపీ డీజీపీ గౌతమ్ సవాంగ్ అన్నారు. అనవసరమైన విషయాలలో ఉద్దేశపూర్వకంగా దేవాలయ సంబంధిత అంశాలను తెరపైకి తీసుకువస్తున్నారన్నారు. బుధవారం ఇక్కడ మీడియాతో మాట్లాడిన ఆయన.. ప్రభుత్వ ఆదేశాల మేరకు దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ ఆలయాల భద్రతా ప్రమాణాలను పాటిస్తోందన్నారు. దేవాలయాలపై దాడులు జరుగుతున్నాయని చేస్తున్న అసత్య ప్రచారాన్ని పూర్తిగా ఖండిస్తున్నామన్నారు.

మిగతా 3లో..

## రామతీర్థంలో ఘటన జరిగి వారాలు గడుస్తున్నా..:పవన్ కళ్యాణ్



అమరావతి,జనవరి 13, ప్రజాపాలన : రామతీర్థంలో ఘటన జరిగి వారాలు గడుస్తున్నా ఈ కేసులో ఇంత వరకు ఎటువంటి పురోగతి లేదని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. తమకు స్వేచ్ఛను ఇస్తే ఎటువంటి జఠిలమైన కేసునైనా పరిష్కరిస్తామని పోలీసు అధికారులు తరచూ ఆఫ్ ది రికార్డుగా చెబుతుంటారన్నారు. మరి ఈ కేసులో పోలీసులకు పూర్తి స్థాయి స్వేచ్ఛను ఇవ్వలేదని అనుమానించవలసిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని అనుమానం వ్యక్తం చేశారు. ఈ కేసులో సత్వర న్యాయం జరపడానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు బృందంతో కలసి ఈ కమిటీ పని చేస్తుందన్నారు. జనసేన కార్యకర్తలను అవసరమైన సమయాలలో సమాయత్తం చేస్తూ పోరాటంలో పాల్గొంటారని తెలిపారు.

## ప్రజలు ఎందుకు ఓడించారో.. చంద్రబాబుకు తెలియడం లేదు:బొత్స



విజయనగరం,జనవరి 13, ప్రజాపాలన : ప్రజలు ఎందుకు ఓడించారో టీడీపీ అధినేత చంద్రబాబుకు తెలియడం లేదని మంత్రి బొత్స సత్యనారాయణ చెప్పారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అమరావతి, పోలవరాన్ని ఏటీఎం కార్డులుగా వాడుకున్నారని తప్పుబట్టారు. విశాఖను ఎగ్జిక్యూటివ్ కేపిటల్ చేస్తే ఎందుకు అంత ఆక్రోశమని ప్రశ్నించారు. పారదర్శకత కోసమే నూతన మున్సిపల్ ట్యాక్స్ విధానాన్ని తీసుకువస్తున్నామని ప్రకటించారు. చంద్రబాబు మాన్సాస్ చరిత్ర తెలియకుండా మాట్లాడుతున్నారని, మాన్సాస్ ట్రస్ట్‌ను ప్రభుత్వంలో కలపాలని, మాజీమంత్రి అశోక్‌గజపతి 2004 ముందు ప్రభుత్వానికి లేఖ రాశారని బొత్స గుర్తుచేశారు. ఆనందగజపతి చైర్మన్‌గా ఉండడం ఇష్టంలేక అశోక్ లేఖ రాశారని తెలిపారు. ప్రభుత్వంలో కలపవద్దన్న ఆనంద గజపతి విజ్ఞప్తితోనే.. ట్రస్ట్‌కు ఆనందగజపతిని చైర్మన్‌గా కొనసాగించామని బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు.



# నత్తనడకన సిక్స్ లైన్

**గుంటూరు, జనవరి 13 (ప్రజాపాలన) :** జాతీయ రహదారిని ఆరులైన్లుగా విస్తరించాలన్న యోచన పదేళ్లయినా అమలుకు నోచుకోలేదు. ఈలోగా బైపాస్ ఏర్పాటు చేసేందుకు భూ సేకరణ చేసి గజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వం బైపాస్ కోసం రైతుల వద్ద నుంచి సేకరించిన భూమికి పరిహారం అందించినా రాష్ట్ర ప్రభుత్వ వాటా నేటికీ చెల్లించలేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయ లోపంతో ఈ దుస్థితి దాపురించింది. రహదారి విస్తరణ, బైపాస్ రెండూ జరగకపోవటంతో నిత్యం ప్రమాదాలు జరుగుతూ, వందలాది మంది మృత్యువాత పడుతున్నారు. జాతీయ రహదారిలో కేవలం 14.50 కిలోమీటర్ల విస్తీర్ణంలో ఆరులైన్లుగా విస్తరించలేదు. గత తొమ్మిదేళ్ల కాలంలో తిమ్మాపురం నుంచి బొప్పూడి శివారు వరకు 310 ప్రమాదాలు చోటు చేసుకుని 128 మంది మరణించారు. 171 మంది క్షతగాత్రులయ్యారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి బైపాస్ ఏర్పాటుకు మార్గం సుగమం చేయాలని ప్రజలు కోరుతున్నారు. కేంద్ర ప్రభుత్వం 16వ నంబర్ జాతీయ రహదారిని 2009లో ఆరు



లైన్‌లుగా విస్తరించాలని నిర్ణయించింది. ఈ రహదారి విజయవాడ నుంచి చిలకలూరిపేట వరకు 82.5 కిలోమీటర్ల దూరం ఉంది. వాహనాల సంఖ్య పెరిగిన క్రమంలో ఆరులైన్లుగా విస్తరించాలని 2009 మే 1న కేంద్రప్రభుత్వం నిర్ణయించింది. విజయవాడ నుంచి ఒంగోలు వరకు ఉన్న 68 కిలోమీటర్లు ఆరులైన్లుగా విస్తరించినప్పటికీ, చిలకలూరిపేట నియోజవర్గ పరిధిలోని యడ్లపాడు మండలం తిమ్మాపురం నుంచి చిలకలూరిపేట మండలం బొప్పూడి శివారు వరకు ఉన్న 14.5 కిలోమీటర్ల పరిధిలో మాత్రం కోర్టుకేసుల నేపథ్యంలో ఆరు లైన్లుగా విస్తరణకు నోచుకోలేదు. బైపాస్ ఏర్పాటు చేసేందుకు అనుమతులు లభించి కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసినా రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్‌ను అందించకపోవటంతో నేటికీ పనులు ప్రారంభించలేదు. నియోజకవర్గ పరిధిలో జాతీయ రహదారి సమీపంలో ఉన్న పారిశ్రామికవేత్తలు, పట్టణంలోని భవనాలకు చెందిన యజమానులు జాతీయ రహదారిని ఆరులైన్ల విస్తరణకు అంగీకరించలేదు. బైపాస్‌ను ఏర్పాటు చేసేందుకు భూసేకరణకు కేంద్రప్రభుత్వం పచ్చజెండా ఊపింది. అయితే సన్నచిన్నకారు రైతులు తమ విలువైన భూమిని ఇచ్చేందుకు అంగీకరించలేదు. ఈ విషయమై 2010లో ఉమ్మడి రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించారు. కోర్టు రైతులకు పూర్తిస్థాయిలో పరిహారం అందించి బైపాస్‌ను ఏర్పాటు చేయాలని తీర్పు వెలువరించింది. 2016లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన రహదారుల సమీపంలో ఉన్న భూములకు ఒక ధర, భవనాలు ఉన్న భూములకు ఒక ధర, రహదారులకు దూరంగా ఉన్న భూములకు మరొక ధరను నిర్ణయిస్తూ (ప్రభుత్వ రిజిస్ట్రేషన్ ధరల కన్నా 2.5 శాతం) అధికంగా చెల్లించేందుకు రైతులు అంగీకరించటంతో బైపాస్‌కు రంగం సిద్ధమైంది. నేషనల్ హైవేస్ యడ్లపాడు మండలంలోని తిమ్మాపురం నుంచి మండల కేంద్రమైన నాదెండ్ల, చిలకలూరిపేట పట్టణం, చిలకలూరిపేట మండల పరిధిలోని బొప్పూడి మీదుగా 16.38 కిలోమీటర్ల దూరంలో ఆరులైన్ల బైపాస్‌ను ఏర్పాటు చేసేందుకు 650 మంది రైతులకు చెందిన 132.12 ఎకరాల భూమిని సేకరించింది. సంబంధిత భూమిలో సర్వేలు నిర్వహించిన నేషనల్ హైవే అధికారులు సెక్షన్3(డీ) ప్రకారం 12.01.2018న, 31.05.2018న పత్రికల ద్వారా గజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్‌లపై అభ్యంతరాలు ఉంటే పరిష్కరించేందుకు 2018 ఆగస్టులో నరసరావుపేట ఆర్డీవో నేతృత్వంలో సమావేశాలు నిర్వహించారు. బైపాస్‌కు భూములు ఇచ్చేందుకు మెజార్టీ రైతులు అంగీకరించారు. కేంద్రప్రభుత్వం బైపాస్ రోడ్‌ను ఏర్పాటు చేసే క్రమంలో రైతులకు అందించే పరిహారంలో కేవలం 25 శాతం వాటాను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని కోరింది. బైపాస్ నిర్మాణంలో భూమిని కోల్పోతున్న రైతులకు రూ.223.30 కోట్లు చెల్లించాల్సి ఉంది. ఇందులో రాష్ట్ర ప్రభుత్వ వాటా గా రూ. 55.80 కోట్లు అందించాలని కేంద్రప్రభుత్వం గత ఏడాది సెప్టెంబర్ 4న లేఖరాసింది. అనంతరం అక్టోబర్ 1న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి జాతీయ రహదారుల శాఖకు చెందిన అధికారులు మరో విడత లేఖ రాశారు. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవటం గమనార్హం. బైపాస్ రోడ్డు నిర్మాణానికి రూ. 525.78 కోట్లను కేటాయిస్తూ కేంద్రప్రభుత్వం బిడ్‌లను(టెండర్) గత ఏడాది అక్టోబర్ 22న ప్రకటించింది. బిడ్‌లకు చివరి తేదీగా 17.01.2019న నిర్ణయించారు. నేటికీ రాష్ట్ర ప్రభుత్వం 25 శాతం రైతుల పరిహారం వాటాను చెల్లించకపోవటం ప్రశ్నార్థకంగా మారింది.

## అభివృద్ధికి దూరంగా గుంతకల్లు రైల్వే డివిజన్

**అనంతపురం, జనవరి 13, (ప్రజాపాలన) :** ఆ స్టేషన్ లో నిత్యం వేల సంఖ్యలో ప్రయాణికులు. కానీ అభివృద్ధి అమడ దూరంలో ఉంటుంది. గుంతకల్లు డివిజన్ అభివృద్ధి పట్టాలు ఎక్కేదీ ఎన్నడు అనేది మాత్రం ప్రశ్నార్థకం మారింది.రైల్వే బడ్జెట్ లో గుంతకల్లు రైల్వే డివిజన్ నుంచి రూ.244 కోట్లతో ప్రతిపాదనలు ఇచ్చారు. ముఖ్యంగా ట్రాఫిక్, ప్రయాణికుల సదుపాయాలు తొలి ప్రాధాన్యత ఇచ్చారు. ప్రధాన రైల్వే స్టేషన్స్ లో ఫూట్ ఓవర్ బ్రిడ్జి, ప్లాట్ ఫాంలు ఎత్తులేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. దీంతో ప్రధానంగా డివిజన్ అధికారులు ఫుట్ ఓవర్ బ్రిడ్జ్, రైల్వే ప్లాట్ ఫాం ఎత్తు పెంపునకు ప్రతిపాదనలు పంపారు. ఇందులో గుంతకల్లు డివిజన్ లో ప్రయాణికుల సదుపాయాల్లో భాగంగా ప్లాట్ ఫాంలు ఎత్తు పెంచటం, ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ లు , కోచింగ్ ఇండికేషన్స్ బోర్డులు వంటి అభివృద్ధి పనులకు గాను 215 కోట్ల రూపాయలు, 64 డీ అండ్ ఈ కేటగిరి రైల్వే స్టేషన్ లలో హై లెవల్ ప్లాట్ పాంలు, మరో 56 రైల్వేస్టేషన్ లలో ప్లాట్ ఫాంల విస్తరణ కు 110 కోట్ల రూపాయలకు ప్రతిపాదనలు పంపారు. డివిజన్ లోని శెట్టిగుంట, ఎర్వేడు, నిదిగాల్లు, కడప, కోడూరు, హద్దినగుండు, వీరపురం, బేవణహల్, ముద్రచెట్టాల్, చేగుంట రైల్వేస్టేషన్ లలో స్టేషన్ బిల్డింగ్ నిర్మాణాలకు, ఆధునికరణకు రూ.10 కోట్లతో ప్రతిపాదనలు పంపారు. గుంతకల్లు, ధర్మవరం, గుత్తి, ఆదోని, డోన్, మంత్రలయం, పాకాల రైల్వేస్టేషన్ లలో అత్యాధునిక రీసెర్చ్ డిజైన్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్ స్పెషిఫికేషన్ కోచ్ ఇండికేషన్ బోర్డులు, ట్రైన్ ఇండికేషన్ బోర్డుల ఏర్పాటుకు 10కోట్ల రూపాయలకు ప్రతిపాదనలు పంపారు. ప్రయాణికుల సదుపాయాలు, భద్రత, ట్రాఫిక్ నియంత్రణకు, అదే విధంగా గత కొన్నేళ్లుగా పెండింగ్ లో ఉన్నప్రాజెక్టులు పూర్తి చేయడానికి ఆర్థిక రైల్వే బడ్జెట్ లో నిధులు కేటాయించాలని రైల్వే బోర్డు దృష్టికి తీసుకెళ్లినట్టు గుంతకల్లు డివిజన్ అధికారులు చెబుతున్నారు.

## కోవాగ్జిన్ రూ.1000




**పూణె, జనవరి 13, (ప్రజాపాలన) :** సీరం ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా (ఎస్ఐఐ) ఉత్పత్తి చేస్తున్న ఆక్స్‌ఫర్డ్–ఆస్ట్రాజెనెకా కోవిడ్ వ్యాక్సిన్ కోవిషీల్డ్ ఒక్క డోసును ప్రైవేట్ మార్కెట్లలో రూ.1,000 కి విక్రయించనున్నట్లు ఎస్ఐఐ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అదర్ పూనావాలా వెల్లడించారు. కోవిషీల్డ్ వ్యాక్సిన్ మొదటి 100 మిలియన్ డోసులను భారత ప్రభుత్వానికి కేవలం రూ.200 ప్రత్యేక ధరకు మాత్రమే విక్రయిస్తున్నామని, ఎందుకంటే పేదలు, ఆరోగ్య సంరక్షణ కార్మికుల కోసం కేంద్ర ప్రభుత్వం తక్కువ ధరకు వ్యాక్సిన్‌ను ఇవ్వాలని అడిగిందని, అందుకనే రూ.200కు కేంద్రానికి వ్యాక్సిన్‌ను అందజేస్తున్నామని తెలిపారు.సాధారణంగా కోవిషీల్డ్ వ్యాక్సిన్ ఒక్క డోసు ధర రూ.200 కన్నా ఎక్కువే అని, అయితే తాము భారత ప్రభుత్వ కోరిక మేరకు, ప్రభుత్వ విజ్ఞప్తిని అనుసరించి వ్యాక్సిన్ ఒక్క డోసును కేవలం రూ.200 కే విక్రయించదలిచామని, దీని వల్ల తమకు లాభం రాదని, అయినప్పటికీ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వడం కోసం ఇలా వ్యాక్సిన్‌ను చాలా తక్కువ ధరకు అందిస్తున్నామని తెలిపారు.అయితే ప్రైవేటు మార్కెట్లలో వ్యాక్సిన్ ఒక్క డోసు ధర రూ.1000 ఉంటుందని తెలిపారు. కాగా దేశంలోని ప్రతి ఒక్కరికీ కోవిషీల్డ్ వ్యాక్సిన్‌ను అందించడమే ప్రస్తుతం తమ ముందు ఉన్న లక్ష్యమని పూనావాలా అన్నారు. ఈ క్రమంలోనే తాము ప్రతి నెలా 70 నుంచి 80 మిలియన్ల డోసులను ఉత్పత్తి చేస్తున్నామని తెలిపారు. ఇందుకు గాను కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ లాజిస్టిక్స్ ప్రణాళికలను రూపొందించిందని, అందులో భాగంగానే కోల్డ్ స్టోరేజ్ ట్రక్కులు, వ్యాన్లు తదితర వాహనాలను వినియోగిస్తున్నామని తెలిపారు.ఇక కోవిషీల్డ్ వ్యాక్సిన్‌ను తమకు సరఫరా చేయాలని కోరుతూ ఇతర దేశాలు భారత్‌కు లేఖ రాశాయని, అయితే అన్ని దేశాలకు వ్యాక్సిన్‌ను అందించేందుకు సిద్ధంగా ఉన్నామని, మరోవైపు దేశంలోనూ రాష్ట్రాలకు వ్యాక్సిన్‌ను సరఫరా చేస్తామని పూనావాలా తెలిపారు.

## చిత్తూరులో అడ్డూ అదుపు లేకుండా అక్రమ లేఔట్లు

**తిరుపతి, జనవరి 13, (ప్రజాపాలన) :** చిత్తూరు జిల్లాల్లో నిబంధనలకు విరుద్ధంగా జిల్లాలో అక్రమ లేఅవుట్లు వెలుస్తున్నాయి.జిల్లాలోని కురబలకోట, కుప్పం, శ్రీకాళహస్తి, రేణిగుంట, ఏర్పేడు, నగరి.. ప్రాంతాల్లో అక్రమ లేఅవుట్లు అధికంగా ఏర్పాటయ్యాయి. శ్రీకాళహస్తి–రేణిగుంట మధ్యలో పరిశ్రమలు అధికంగా వస్తుండడంతో 65 ఎకరాల్లో లేఅవుట్లు ఉన్నాయి. వాటిలో సగానికిపైగా అనధికారికంగా వెలిసినవే. అక్కడక్కడ అధికారులు నోటీసులివ్వడం, అడ్డుకోవడం.. చేస్తున్నా పూర్తిస్థాయిలో అరికట్టలేకపోతున్నారు. శ్రీకాళహస్తి పట్టణానికి సమీపంలో సుకబ్రహ్మాశ్రమం వద్ద అనధికారికంగా వెలసిన లేఅవుట్లను రెండు నెలల కిందట జేసీబీలతో తొలగించారు. కురబలకోట, శ్రీకాళహస్తి, రేణిగుంట, ఏర్పేడు, నగరి.. ప్రాంతాల్లో అధికారులు హెచ్చరిక బోర్డులు పెడుతున్నా.. రిజిస్ట్రేషన్ అయితే చాలన్నట్టు కొనుగోలుదారులు కొంటున్నారు. వ్యవసాయ భూముల్ని వ్యవసాయేతరగా కన్వర్షన్ చేసుకోకుండా కొన్ని.. ఎలాంటి అనుమతులు లేకుండా, ప్రభుత్వ నిబంధనల్ని తుంగలో తొక్కేసి మరికొన్ని లేఅవుట్లను వేసేస్తున్నారు. అడ్డొచ్చిన అధికారులపై దాడులకు తెగబడుతున్నారు. ఇవేవీ తెలియని సామాన్య, మధ్యతరగతి ప్రజలు కొనుగోలు చేసి మోసపోతున్నారు.ఒకరికి రిజిస్ట్రేషన్ చేసిన భూమినే మరో ముగ్గురు, నలుగురికి అమ్మేస్తున్నారు. కొనుగోలు చేసిన వారు తమ స్థలాలు చూసుకుంటూ భద్రంగా ఉన్నాయని భావిస్తున్నారు. తీరా స్థలాల్లో నిర్మాణాలు చేపట్టే సమయంలో మరో నలుగురు వచ్చి, ఆ భూమి తమదంటే తమదని ఆధారాలు చూపుతున్నారు. దీంతో వారి మధ్య నెలకొన్ని వివాదాలు పోలీస్‌స్టేషన్ల వరకు చేరుతున్నాయి. ఇది ఇలా ఉండగా.. అక్రమ లేఅవుట్లు వేసిన నిర్వాహకులు పత్తా లేకుండా పోతున్నారు. లేఅవుట్లు ఏర్పాటు చేయాలంటే వ్యవసాయ భూమిని కచ్చితంగా వ్యవసాయేతరగా మార్చుకోవాలి. దీనికోసం భూవిలువలో 3శాతం ఖర్చు అవుతుంది. ఆ భూమికి సంబంధించిన దస్త్రాలు, అధీకృత ఇంజినీరు తయారు చేసిన లేఅవుట్ ప్లాను గ్రామ పంచాయతీకి సమర్పించాలి. పంచాయతీ కార్యదర్శి వాటిని క్షుణ్నంగా పరిశీలించి.. అనంతరం సంబంధిత అధికారులకు పంపించాలి. వారి నుంచి అనుమతి వచ్చాకే నిర్ణీత రుసుము వసూలు చేసి, వెంచర్ వేసేందుకు అనుమతులు జారీ చేయాలి. లేఅవుట్ వేసిన భూమిలో 10శాతం స్థలాన్ని గ్రామ పంచాయతీకి ఇవ్వాలి. లేఅవుట్‌లో పచ్చదనానికి ప్రాధాన్యమివ్వాలి. తప్పనిసరిగా రహదారులు, మురుగునీటి వ్యవస్థను ఏర్పాటుచేయాలి. 33 అడుగుల అంతర్గత, 40 అడుగుల ప్రధాన రహదారిని ఏర్పాటు చేయాలి. లేఅవుట్ వేసే భూమి హెక్టారు లోపు ఉంటే జిల్లా టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ అధికారికి, ఒక హెక్టారు నుంచి రెండు వరకు ఉంటే రీజనల్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ అధికారికి, అంతకుమించి ఉంటే కంట్రీ ప్లానింగ్ రాష్ట్ర సంచాలకులతో అనుమతి పొందాలి. అక్రమ లేఅవుట్లు వేస్తున్నారని తెలిసిన వెంటనే నోటీసులిస్తున్నాం. అంగళ్లు, శ్రీకాళహస్తి, ఏర్పేడు.. వంటి ప్రాంతాల్లోని అక్రమ లేఅవుట్ల వద్ద 'ఇది కొనుగోలు చేయవద్ద'ని హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేస్తున్నాం. భవిష్యత్తులో అక్కడ ఎలాంటి నిర్మాణాలు చేపట్టలేరని చెబుతున్నాం. ఎంత చెప్పినా.. కొనుగోలుదారులు కొంటూనే ఉన్నారు. అక్రమ లేఅవుట్లను అడ్డుకునేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళుతున్నామంటున్నారు అధికారులు.

## మళ్లీ పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు

**న్యూఢిల్లీ, జనవరి 13 (ప్రజాపాలన) :** దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు మళ్లీ పెరిగాయి. వారం రోజుల పాటు స్థిరంగా ఉన్న పెట్రో ధరలను పెంచుతూ దేశీయ చమురు కంపెనీలు నిర్ణయం తీసుకున్నాయి. దీంతో పెట్రోల్, డీజిల్ ధరలు 25 పైసల వరకు పెరిగాయి. ఈ నేపథ్యంలో దేశ రాజధాని న్యూఢిల్లీలో లీటర్ పెట్రోల్ ధర రూ.84.45కు పెరిగింది. అదేవిధంగా డీజిల్ ధర రూ.74.38 నుంచి రూ.74.63కు చేరింది. ఈ పెంపుతో జైపూర్‌లో పెట్రో, డీజిల్ ధరలు దేశంలోనే అత్యధికానికి చేరుకున్నాయి. ఇక్కడ లీటర్ పెట్రోల్ ధర రూ.91.85, డీజిల్ రూ.83.87గా ఉన్నాయి. కాగా, దేశ ఆర్థిక రాజధాని ముంబైలో పెట్రోల్ ధర రూ.91.07కు చేరగా, డీజిల్ ధర రూ.81.34గా ఉన్నది. చెన్నైలో–పెట్రోల్ రూ.87.18, డీజిల్ రూ.79.95,కోల్‌కతా– పెట్రోల్ రూ.85.92, డీజిల్ రూ.78.22,హైదరాబాద్– పెట్రోల్ రూ.87.85, డీజిల్ రూ.81.45 ,బెంగళూరు– పెట్రోల్‌రూ.87.30, డీజిల్ రూ.79.14 ,జైపూర్– పెట్రోల్ రూ.91.85, డీజిల్ రూ.83.87లు. 2017, జూన్ 15 నుంచి చమురు కంపెనీలు పెట్రో ధరలను ప్రతి రోజు సమీక్షిస్తున్నాయి. అప్పటివరకు ప్రతి 15 రోజులకు ఒకసారి ధరలను నిర్ణయించేవి. కరోనా లాక్‌డౌన్ తర్వాత దేశంలో పెట్రోల్ ధరలు అత్యధిక స్థాయికి చేరుకున్నాయి.

## ఆలయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిది : ఏపీ డీజీపీ

**అమరావతి జనవరి 13 (ప్రజాపాలన) :** ఆలయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఏపీ డీజీపీ గౌతమ్ సవాంగ్ అన్నారు. బుధవారం ఆయన మంగళగిరి విలేకరులతో మాట్లాడారు. ఏపీలో ఆలయాలు ఆపదలో ఉన్నాయన్న ప్రచారం పూర్తిగా అవాస్తమని, సత్యదూరమన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా పోలీస్‌శాఖ ఆలయాలకు భద్రత కల్పిస్తుందన్నారు. ఏపీలోని ఆలయాలకు కల్పిస్తున్న భద్రతను ఇతర రాష్ట్రాల ప్రభుత్వాలు సైతం ప్రశంసించాయని చెప్పారు. గత సెప్టెంబర్ 5వ తేదీ నుంచి ఇప్పటి వరకు 58,871 ఆలయాలకు జియో ట్యాటింగ్ చేసినట్లు చెప్పారు. అలాగే 43,824



సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతర నిఘా, పటిష్టమైన భద్రత కల్పిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటి వరకు 44 దేవాలయల సంబంధిత నేరాల్లో 29 కేసులను ఛేదించడంతో పాటు 80 మంది కరుడుగట్టిన అంతరాష్ట్ర నేరస్థులను, ముఠాలను అరెస్టు చేసినట్లు చెప్పారు. 2020, సెప్టెంబర్ 5వ తేదీ అనంతరం ఆలయాల్లో ప్రాపర్టీ అఫెన్స్‌కు సంబంధించి 180 కేసులను ఛేదించి 337 మంది నేరస్థులను అరెస్టు చేసినట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 15,394 గ్రామ రక్షణ దళాలను ఏర్పాటు చేశామని, త్వరలోనే 7,862 గ్రామ రక్షణ దళాలను ఏర్పాటు చేస్తామన్నారు. కొంతమంది పనిగట్టుకొని ఉద్దేశపూర్వకంగా సామాజిక మాధ్యమాలు, ప్రచార మాధ్యమాల్లో ఆలయాల గురించి తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తూ.. మత విద్వేషాలను రెచ్చగొడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకున్నామన్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా దర్యాప్తులో ఉన్న అన్ని కేసులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించడంతో పాటు సిట్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రుచూ ఇదేరకమైన నేరాలకు పాల్పడే వారిపై పీడీయాక్ట్ ప్రయోగించనున్నట్లు చెప్పారు. ఆలయాలు, ప్రార్థనా మందిరాల పవిత్రతను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, అర్చకులు, పూజారులు, ఆలయ నిర్వాహకులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆలయాల పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే తక్షణమే సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని, ప్రత్యేకంగా 93929 03400 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రజలకు ఏపీ పోలీస్‌శాఖ నిరంతరం అందుబాటులో ఉంటుందని చెప్పారు.

## అంగన్‌వాడీ కేంద్రాలపై జనవరి 31లోగా నిర్ణయం తీసుకోవాలి

### కేంద్రపాలిత,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు ఆదేశాలు

**న్యూఢిల్లీ జనవరి 13 (ప్రజాపాలన) :** దేశవ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రా లను తిరిగి ప్రారంభించడంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీచేసింది. దేశంలోని కంటైన్‌మెంట్ జోన్‌ల వెలుపల అంగన్‌వాడీ కేంద్రాల పునఃప్రారంభంపై జనవరి 31లోగా నిర్ణయం తీసుకోవాలని జస్టిస్ అశోక్ భూషణ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం ఆదేశించింది. అయితే కేంద్రపాలిత ప్రాంతాలు, రాష్ట్రాలు విపత్తు నిర్వహణ అధికారులను సంప్రదించిన తర్వాత మాత్రమే అంగన్‌వాడీ కేంద్రాలను తెరువడానికి ఏర్పాట్లు చేయాలని సుప్రీంకోర్టు ధర్మాసనం సూచించింది. ఆహార భద్రత, ప్రమాణాల చట్టం షెడ్యూల్ 2 ప్రకారం.. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు.. పిల్లలకు, తల్లులకు పోషక సాయం అందించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నపిల్లతోపాటు తల్లులకు, గర్భిణిలకు ప్రభుత్వం పోషక ఆహారాన్నిఅందిస్తున్నది. అయితే కరోనా కారణంగా గత మార్చిలో ఈ అంగన్‌వాడీ కేంద్రాలు మూతపడ్డాయి. ఈ నేపథ్యంలో వాటిని తిరిగితిరిచే అంశంపై కోర్టు తాజా ఆదేశాలు జారీ చేసింది.

## అడగుడుగునా స్పీడ్ గన్

**నల్గొండ, జనవరి 13, (ప్రజాపాలన) :** సంక్రాంతి సీజన్ వచ్చిందంటే చాలు హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వాహనాలు బారులు తీరతాయి. ఎవరెన్ని చెప్పినా హైదరాబాద్ లో అధిక భాగం ఉండేది సీమాంధ్ర సెటిలర్లు. సీమాంధ్ర ప్రాంతం వారికి సంక్రాంతి పెద్ద పండుగ కావడంతో దాదాపుగా వారంతా తమ తమ సొంత ఊళ్లకు బయలుదేరుతారు.అయితే కరోనా కారణంగా చాలా మంది ఇప్పటికే సీమాంధ్ర ప్రాంతంలో ఉండడంతో గతేడాదితో పోలిస్తే భారీ ఎత్తున రద్దీ తగ్గిందని నివేదికలు చెబుతున్నాయి. దీంతో రోడ్డు ఖాళీగా ఉంది కదా అని వెళ్ళేవాళ్ళు భారీ స్పీడ్ తో వెళతారని భావించి తెలంగాణ ఆర్టీఏ అధికారులు కీలక చర్యలు తీసుకున్నారు.హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్లే లోపు మూడు చోట్ల స్పీడ్ గన్ లు బిగించారు. ఈ మేరకు సంక్రాంతి పండుగ కు సొంతూర్లకు వెళ్తున్న వాహనదారులకు రవాణా శాఖ హెచ్చరికలు జారీ చేసింది. హైదరాబాద్ నుంచి విజయవాడ మధ్య వాహనాలు 100 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్తుంటాయి, అయితే నార్కెట్‌పల్లి వంతెన, సూర్యపేట బ్రిడ్జి, మునగల బ్రిడ్జి 3 స్పీడ్ డిటెక్టర్ గన్ లను ఆర్టీఏ అధికారులు అమర్చారు. ఏదైనా వాహనం 80 కిలోమీటర్ల వేగాన్ని దాటితే 1035 /- జరిమానా వేస్తారు. అలా ఒక సారి మూడు చోట్ల దొరికితే 3115/ –అప్ అండ్ డౌన్ గనుక అయితే 6200 /- జరిమానా వేసే అవకాశం ఉంటుంది. సో కార్ లలో వెళ్ళేవారు జాగ్రత్తగా ఉండండి.

## నిరసన తెలిపిన అచ్చెంనాయుడు

**శ్రీకాకుళం జనవరి 13 (ప్రజాపాలన) :** నిరసన తెలుపుతూ టిడిపి అధ్యక్షుడు కింజరాపు అచ్చెంనాయుడు, ఎంపీ రామ్మోహన్ నాయుడు భోగి మంటలను జరుపుకున్నారు. రైతు వ్యతిరేక జీవోలను మంటల్లో వేసి భోగి పండుగ ప్రారంభించారు. శ్రీకాకుళం జిల్లా నిమ్మాడ గ్రామంలో సంక్రాంతి వేడుకలలో భోగి మంట వద్ద ప్లకార్డులతో రైతులు నిరసన తెలిపారు. రాష్ట్రంలో రైతులు ఇబ్బందులు పడుతూ ఉంటే పండుగ ఎలా జరుపుకుంటారు. రాష్ట్ర ప్రభుత్వ పని తీరుపై అచ్చన్న నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో అధికారం చేపట్టి 19 నెలల్లో రైతుల కోసం ఏం చేశారో చెప్పాలంటూ జగన్మోహన్ రెడ్డిని ప్రశ్నిచంఆరు. అమ్మిన పంటకు డబ్బులు చెల్లించాలని దయనీయ స్థితిలో ప్రభుత్వం ఉంటే రైతుల పండుగ ఎలా చేసుకుంటారు అంటూ ఆవేదన వ్యక్తం చేసారు రైతు కవసరమైన ఒక పనిముట్టు నైనా అందించారని అడిగారు. రైతు ప్రభుత్వం అని చెప్పే నాయకులు రైతులు జరిపే పండుగకు సంక్రాంతి కానుకగా ఇచ్చారు అంటూ విమర్శించారు. కరువు ప్రాంతాలు గుర్తింపులో శ్రీకాకుళం జిల్లా కు అన్యాయం చేశారు. కేంద్రం ఇచ్చే నిధులు కు ఆశ పడి రైతులకు అన్యాయం చేస్తున్నారు ఎంపీ రామ్మోహన్ నాయుడు రైతు వ్యతిరేక చట్టాలపై కనీసం మాట్లాడటం లేదు . పండగ వచ్చింది రైతుల కాదని దోచుకుంటున్న అధికార పార్టీకి విమర్శించారు

# అనవసర విషయాల్లోకి దేవాలయాలను తీసుకొస్తున్నారు:డీజీపీ

(మొదటి పేజీ తరువాయి)

ఏపీలో ఆలయాలకు కల్పిస్తున్న భద్రతా ప్రమాణాలను ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు సైతం ప్రశంసించాయన్నారు. తమ రాష్ట్రంలో కూడా ఈ భద్రతా ప్రమాణాలను అమలు పరచడానికి సాధ్యాసాధ్యాలను అధికారులతో పలు రాష్ట్రాల ప్రతినిధుల బృందం చర్చించింది. ఏపీలో గత సెప్టెంబరు 5 నుంచి ఇప్పటి వరకు 58,871 దేవాలయాలకు జియో ట్యాగింగ్‌తో అనుసంధానం చేశామన్నారు. అంతేకాకుండా 43,824 సీసీ కెమెరాలు ఏర్పాటుతో పాటు, నిరంతర నిఘాతో పటిష్టమైన భద్రతను కల్పిస్తున్నామన్నారు. ఇప్పటివరకు 44 దేవాలయ సంబంధిత నేరాలలో,29 కేసులను ఛేదించడంతో పాటు 80 మంది కరుడుగట్టిన అంతర్రాష్ట్ర నేరస్థులను/ ముఠాలను అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. గత సంవత్సరం(2020) సెప్టెంబర్ 5 అనంతరం దేవాలయాలలో ప్రాపర్టీ అఫెన్స్‌కు సంబంధించిన 180 కేసులను ఛేదించి 337 మంది నేరస్తులను అరెస్ట్ చేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 23వేల 256 గ్రామ రక్షణ దళాలకుగాను, 15వేల 394 గ్రామ రక్షణ దళాలను ఏర్పాటు చేశామన్నారు. త్వరలోనే మిగిలిన 7862 గ్రామ రక్షణ దళాల ఏర్పాట్లను పూర్తి చేస్తామన్నారు. కొంతమంది పనిగట్టుకొని ఉద్దేశపూర్వకంగా సామాజిక మాధ్యమాలు, ప్రచార మాధ్యమాల్లో దేవాలయానికి సంబంధించి తప్పుడు వార్తలను ప్రసారం చేస్తున్నారని పేర్కొన్నారు. తప్పుడు ప్రచారం చేస్తూ మత విద్వేషాలను రెచ్చగొడుతున్న వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మన రాష్ట్రం మత సామరస్యానికి ఒక ప్రతీక అని, దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా దర్యాప్తులో ఉన్న అన్ని కేసులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించడంతో పాటు సిట్‌ను ఏర్పాటు చేశామన్నారు. తరచుగా ఈ రకమైన నేరాలకు పాల్పడే వారిపై పీడీ యాక్ట్ ప్రయోగిస్తామని, రాష్ట్ర వ్యాప్తంగా దేవాలయలలో నేరాలకు సంబంధించిన 4895 మంది ఎంవో అఫెండర్స్‌ను ఇప్పటికే గుర్తించామన్నారు. వారందరినీ కూడా జియో మ్యాపింగ్‌తో అనుసంధానం చేశామన్నారు. వీరిపై నిరంతర నిఘా కొనసాగించడంతో పాటు అవసరమైన వారిపై సస్పెక్ట్ షీట్స్‌ను ఓపెన్ చేస్తామన్నారు. రాష్ట్రంలో మునుపెన్నడూ లేనివిధంగా ఏపీలో దేవాలయాలకు/ పవిత్ర స్థలాలకు పటిష్టమైన భద్రత కల్పిస్తున్నామన్నారు. దేవాలయాలు, ప్రార్థనా మందిరాల పవిత్రతను కాపాడాల్సిన బాధ్యత మనందరిదన్నారు. అర్చకులు, పూజారులు, ఆలయ నిర్వాహకులు, గ్రామస్తులు, స్థానికులతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలన్నారు. రాష్ట్రంలోని అన్ని దేవాలయాలు ప్రార్థనా మందిరాల భద్రతా చర్యలను జిల్లా ఎస్పీలు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామన్నారు. “ఆంధ్రప్రదేశ్ ప్రజలకు విజ్ఞప్తి ఇది. మనందరి బాధ్యత. మీ అందరి సహకారంతో మన సంప్రదాయాలను గౌరవిస్తూ దేవాలయాలను కాపాడుకుందాం. ఆలయాలు, ప్రార్థన మందిరాల పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తులు కదలికలు కనిపిస్తే.. తక్షణమే సమీపంలోని పోలీస్ స్టేషన్, దేవాలయాలకు సంభందించి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 9392903400 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరుతున్నాం. ఆంధ్ర ప్రదేశ్ పోలీస్ శాఖ ఎల్లవేళలా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటుంది'' అని ఆయన అన్నారు.

## డీజీపీ వ్యాఖ్యలు బెదిరించేలా ఉన్నాయి:జవహర్



అమరావతి,జనవరి 13, ప్రజాపాలన : దేవాలయాలపై జరిగిన దాడులపై డీజీపీ సవాంగ్ చేసిన వ్యాఖ్యలు భక్తుల్ని, పౌరుల్ని బెదిరించే విధంగా ఉన్నాయని మాజీ మంత్రి, టీడీపీ నేత జవహర్ విమర్శించారు. ఆయన మీడియాతో మాట్లాడారు. ‘ డీజీపీ వ్యాఖ్యలు ప్రతిపక్షాలపై దుష్ప్రచారంగా ఉందిగాని దేవాలయాల్ని రక్షించే విధంగా లేదు. వైసీపీ కక్షసాధింపు రాజకీయాల్ని కప్పిపెట్టే విధంగా ఉంది. ఈ ఏడాదిలో దేవాలయాలపై జరిగినన్ని దాడులు మరెన్నడైనా జరిగాయా? రాష్ట్రంలో ఏడాదిన్నరగా దేవాలయాలకు సంబంధించి 140 ఘటనలు జరిగాయి. విజయవాడ నడిబొడ్డున, దేవాదాయ మంత్రి నియోజకవర్గంలో దుర్గగుడి రథం మూడు సింహాలు కట్ చేసి తీసుకెళ్లారు. నేరస్థుల్ని ఇంతవరకు ఎందుకు పట్టుకోలేదు? ఏపీ పోలీసులకు సాంకేతిక పరిజ్ఞానంలో నైపుణ్యం లేదని, సామర్థ్యం లేదని తెలుగుదేశం ఎన్నడూ ఆరోపణలు చేయలేదు. ప్రతిష్టాత్మక ఏపీ పోలీస్ వ్యవస్థపై జగన్ రెడ్డి పార్టీ నేతల ఒత్తిడులకు అధికంగా తలవంచడం వల్ల ప్రతిష్టకు భంగం వాటిల్లుతున్నది. ఇప్పుడైనా ఒత్తిడులకు లొంగకుండా చట్టానికి డీజీపీ పెద్దపీట వేస్తే వారికి గౌరవం పెరుగుతుంది. అలాకాకుండా వైసీపీ నేతల అవినీతిని ప్రశ్నించిన వారికి శిరోముండనాలు చేస్తే ఫలితం రాదు. ఫిర్యాదులు చేసే భక్తుల్ని, పౌరుల్ని, పత్రికల్ని, ప్రతిపక్షాల్ని బెదిరిస్తే ప్రతిష్ట పెరగదని గుర్తించాలి’ అని జవహర్ అన్నారు.

# వరిగడ్డి దగ్ధం సుమారు లక్ష రూపాయల నష్టం ఆవేదనలో రైతు





కారంపూడి,జనవరి 13, ప్రజాపాలన : పట్టణానికి చెందిన గాలం భూషయ్య అనే రైతుకి చెందిన సుమారు లక్ష రూపాయల విలువ చేసే సుమారు 20 ఎకరాలలో ని వరి గడ్డి దగ్ధమైంది 20 ఎకరాలలో ని వరిగడ్డి ని కొనుగోలు చేసి వామి వెయ్యగా ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు చేసిన పనికి గడ్డివామి మొత్తం అగ్నికి ఆహుతి అయింది సమీప వడ్డెర మరియు యాదవ్ కాలనీలకి చెందిన యువకులు అతి కష్టమేద మంటలు అర్పిన ఫలితం లేకపోయింది పశువుల కోసం సేకరించిన గడ్డం అగ్నికి ఆహుతి అవ్వడంతో ఏమి చేయులేని అయోమయ స్థితిలో ఆ రైతు కుటుంభం ఉంది.

## పోలేరమ్మ నూకాలమ్మ దేవస్థానంలో చోరీ



పొన్నూరు, ప్రజాపాలన : పట్టణ శివారు జి.బి.సి రోడ్డులో ఉన్న పోలేరమ్మ నూకాలమ్మ దేవాస్తానం లో చోరీ జరిగింది. దేవాస్తానం ధర్మకర్త చుండూరు పున్నయ్య పట్టణ పోలీసులకు సమాచారం ఇచ్చారు.పట్టణ సిఐ శరత్ బాబు కథనం ప్రకారం బుధవారం రాత్రి దుండగులు దేవస్తానంలోని ప్రధాన ద్వారం పగలగొట్టి హుండీ లో ఉన్న షుమారు రూ 5 వేల ను దొంగిలించారని పేర్కొన్నారు.సీసీ కెమెరాలను ప్రక్కకు తిప్పినట్లు చెప్పారు.అలాగే హార్డ్ డిస్క్ టివి లను ఎత్తుకెలారన్నారు. ఎల్ ఈ డి టీవీ ని దగ్గరలోని ఖాళీ స్థలంలో పడేసారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు. ఎస్సై ప్రసాద్ ,సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకున్నారు.

## రైతు జి ఓ కాపీలు భోగి మంటల్లో దగ్ధం



**పొన్నూరు, ప్రజాపాలన :** తెలుగుదేశం పార్టీ ఆదేశాలు మేరకు రైతు వ్యతిరేక విధానాలతో వైకాపా ప్రభుత్వ ప్రవేశ పెట్టిన జి.ఓ కాపీలను పొన్నూరు రూరల్ మండలం వల్లభరావుపాలెం గ్రామంలో బుధవారం భోగి మంటలలో వేసి నిరసన తెలిపారు. పొన్నూరు మాజీ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ నాయకత్వంలో ఈ నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నరేంద్రకుమార్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వనికి పబ్లిసిటీ పై ఉన్న ధ్యాస రైతుల కష్టాలు తీర్చడంలో లేదన్నారు.ధరల స్థిరికరణ నిధి ప్రకటనలో తప్ప చేతల్లో లేదు. రైతులు పండించిన పంటలను ప్రభుత్వం కొనుగోలు చేసి గిట్టుబాటు ధర కల్పించాని కోరుకుంటూ ప్రజలందరికీ ఆయన సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు బొర్రురామారావు, ఆశీర్వాదం, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా గోదాదేవి కళ్యాణం



వేటపాలెం, ప్రజాపాలన: స్థానిక అణుమల్లిపేటలోని రుక్మిణీ సత్యభామా సమేత వేణుగోపాలస్వామి దేవస్థానంలో భోగిరోజైన బుధవారం శ్రీ గోదాదేవి రంగనాధస్వామి లీలాకళ్యాణం వైభవంగా నిర్వహించారు. ధనుర్మాసంలో గోదాదేవి నెల రోజుల పాటు రంగనాధస్వామిని ఆరాధించి మకర సంక్రమణం ముందు రోజైన భోగి నాడు స్వామివారిని వివాహమాడి భోగం పొందిందని అర్చకులు తెలిపారు. దీంతో భోగి పండుగకు ప్రత్యేక ప్రాధాన్యత సతరించుకుందన్నారు. ముందుగా ఆలయ అర్చకులు దివి సీతారామ చక్రవర్తి, రాఘవేంద్ర సుధాపాణి ఆధ్వర్యంలో దేవస్థాన ప్రాంగణంలో సుదర్శన యాగాన్ని దంపతులచే నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. రావూరిపేటలో.... మండలంలోని రావూరిపేటలో కొలువైన శ్రీదేవి, భూదేవి సమేత చెన్నకేశవ స్వామి ఆలయంలో శ్రీరామ సేవా సంఘం ఆధ్వర్యంలో గోదాదేవి, రంగనాధస్వామి కళ్యాణం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గత 36 సంవత్సరాలుగా వంశపారంపర్యంగా కళ్యాణం నిర్వహిస్తున్న శ్రీరాం గోవర్ధనరావు, లక్ష్మికుమారిల ఇంటి వద్ద నుంచి కళ్యాణ నిర్వాహకులైన వారి కుమారులు బాలాజీ కృష్ణతేజ, హరిత దంపతులను కమిటీ ఆధ్వర్యంలో దేవలయం వద్దకు తీసుకువచ్చిన అనంతరం ఆలయ అర్చకులు అళహరి నరసింహ మూర్తి వేద మంత్రోచ్చరణలతో కళ్యాణం వైభవంగా జరిపించారు. రాత్రి దేవేరులకు ఉయ్యాల సేవ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు. వందిళ్ళవల్లిలోని శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానం నుంచి స్వామివారిని ఉభయ దేవేరులతో గ్రామోత్సవం నిర్వహించారు.

# వడ్డీల వలయంలో చిక్కి దంపతుల ఆత్మహత్య



పాలకోడేరు: ఆ దంపతులు వడ్డీల వలయంలో చిక్కి ఏడాదిన్నర కుమారుడికి విషమిచ్చి ఊపిరి తీశారు. ఆ వెంటనే వారు కూడా విషం తాగి బలవన్మరణానికి పాల్పడ్డారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకోడేరు మండలం కుముదవల్లిలో మంగళవారం చోటుచేసుకుంది. చీడే పరశురామ్(45), ధనసావిత్రి(30) వ్యవసాయదారులు. మంగళవారం ఉదయం ఆ దంపతులు తమ కుమారుడు నాగవెంకట శ్రీనివాస్‌తో కలిసి కుముదవల్లి సమీపంలోని సరుగుడు తోటలోకి వెళ్లి ఈ అఘాయిత్యానికి పాల్పడ్డారు. చనిపోయే ముందు బంధువులకు వాట్సాప్ మెసేజ్‌లు పెట్టడంతో వారంతా అక్కడికి చేసుకునేసరికే ముగ్గురూ విగత జీవులై కనిపించారు.

వడ్డీల మాయలో పడి..

ధనసావిత్రి పుట్టిల్లైన అత్తిలిలో చోడిశెట్టి హైమ అనే మహిళ చిట్టీలు వేస్తూ, వడ్డీ వ్యాపారం చేస్తుండేది. ఆమెకు ధనసావిత్రితో పరిచయం ఉండటంతో అధిక వడ్డీ ఆశ చూపించి సుమారు రూ.9 లక్షలు అప్పు తీసుకుంది. ఆ తరువాత తెలిసిన వారి నుంచి తక్కువ వడ్డీకి సొమ్ములు తీసుకుని తనకిస్తే.. నూటికి రూ.5 చొప్పున వడ్డీ చెల్లిస్తానని నమ్మబలికింది. ఇలా ధనసావిత్రి దంపతుల బంధువుల నుంచి రూ.25 లక్షలకు పైగా సేకరించిన హైమ ఐపీ పెట్టింది. ఈ విషయం తెలియడంతో ధనసావిత్రి బంధువులు తామిచ్చిన డబ్బును తిరిగివ్వాలంటూ ఆమెపై తీవ్ర ఒత్తిడి తెచ్చారు. చోడిశెట్టి హైమ అధిక వడ్డీ ఆశ చూపి చాలామంది నుంచి రూ.కోటికి పైగా వసూలు చేసినట్టు సమాచారం. ఏలూరుకు చెందిన కానిస్టేబుల్ ఉచ్చులోపడిన హైమ.. అతడి సూచన మేరకు ఐపీ పెట్టి ఊరినుంచి వెళ్లిపోయినట్టు చెబుతున్నారు. పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు.


మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)

జై భీం,

మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?

అయితే రండి, కదలి రండీ

బహుజనాభివృద్ధే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి

Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,

Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004

E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

# ప్రజాపాలన

## సంపాదకీయం

గురువారం 14 జనవరి 2021

# ముంచుకొస్తున్న బర్డ్ ఫ్లూ


బర్డ్‌ఫ్లూ గా బహుళ ప్రచారంలో ఉన్న ఏవియన్ ఇన్‌ఫ్లూయంజా భారత్‌కు కోవిడ్-19 తర్వాత మరో ప్రమాదకరమైన వైరస్‌గా ముందుకొస్తున్నది. ఇప్పటికే కేరళ, రాజస్థాన్, మధ్యప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్, హర్యానా, గుజరాత్, ఉత్తరప్రదేశ్ వంటి ఓ డజను రాష్ట్రాలను తాకింది. ఇది పెనుముప్పుగా మారకముందే ఈ విపత్తును నివారించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గట్టి చర్యలు చేపట్టాలి. అసలే అంతంతమాత్రంగా వున్న ప్రజారోగ్య వ్యవస్థ కోవిడ్-19 మహమ్మారిని ఎదుర్కోలేక చతికిల పడింది. ఇప్పుడు ఈ హెచ్5 ఎన్1 అనే వైరస్ అత్యంత వేగంగా విస్తరించే ప్రమాదకర వ్యాధికారకంగా వున్నట్లు శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఏవియన్ ఇన్‌ఫ్లూయంజా ఉపజాతులు అనేకంగా వున్నప్పటికీ వీటిలో హెచ్5 ఎన్1, హెచ్5 ఎన్8 వైరస్‌లు పక్షులకే కాకుండా వాటి నుంచి మనుషులకు కూడా వ్యాప్తి చెందే అవకాశం వుంది. రాజస్థాన్, మధ్యప్రదేశ్, కేరళ, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో బర్డ్‌ఫ్లూ బారినపడి వేలాది కోళ్లు చనిపోయాయి. దీంతో మిగతా రాష్ట్రాలు కూడా అప్రమత్తమయ్యాయి. పదిహేనేళ్ల క్రితం బర్డ్‌ఫ్లూ తాకిడికి దేశంలో కోళ్ల పరిశ్రమ అతలాకుతలమయ్యింది. కోళ్లు లేదా బాతుల నుంచి 120 మంది వ్యక్తులకు ఇది పాకింది. వీరిలో సగం మంది చనిపోయారు. ఒకవైపు కోవిడ్-19 వైరస్ బుసలుకొడుతున్న తరుణంలో బర్డ్ ఫ్లూ వచ్చిపడ్డంతో ఇది ఎటువంటి వైపరీత్యానికి దారితీస్తుందోనన్న ఆందోళన వ్యక్తమవుతుంది. ఈ ఇన్‌ఫ్లూయంజా వల్ల రిస్క్ తక్కువే అయినప్పటికీ సరైన నివారణా చర్యలు తీసుకోకపోతే ఇది అనతి కాలంలోనే మొత్తం దేశాన్ని వణికించే స్థితి రావచ్చు. ప్రజారోగ్య వ్యవస్థ బలహీనంగా వున్న భారత్ వంటి దేశాల్లో ఇది మరింత ఆందోళనకరంగా పరిణమించవచ్చు. గతంలో చాలా దేశాల్లో ఈ వ్యాధి ప్రబలినప్పుడు అరవై ఏళ్ల వయసుపైబడినవారు ఎక్కువగా చనిపోయినట్లు నివేదికలు తెలియజేస్తున్నాయి. ఈ ఇన్‌ఫ్లూయంజాను అరికట్టేందుకు కోళ్లు, బాతులకు సంవత్సరానికి ఒకసారి టీకాలు వేసే కార్యక్రమం ఇతర దేశాల్లో సాగుతున్నట్లుగా మన దేశంలో లేదు. అసలు ఇందుకు సంబంధించిన సమాచారాన్ని నిర్వహించే స్థితి కూడా లేదు.

బర్డ్‌ఫ్లూ రాకుండా ముందస్తుగా చేపట్టాల్సిన నివారణా చర్యల్లోనూ, వ్యాధి ప్రబలిన తర్వాత వ్యాధి కారకాలను గుర్తించేందుకు లేబరేటరీ సంబంధిత సేవల విషయంలోనూ లోపం వుంది. మన ప్రజారోగ్య వ్యవస్థ చాలా బలహీనంగా వుంది.

ప్లేగు వ్యాధిని గతంలో భారత్ పూర్తిగా అరికట్టగలిగామని చెప్పుకున్న ప్పటికీ 1994 తర్వాత రెండుసార్లు ఈ అంటువ్యాధి తిరిగి విజృంభించింది. బర్డ్ ఫ్లూ విషయంలో కూడా భారత్‌కు ఇదే చేదు అనుభవం తరచూ ఎదురవుతూ ఉంది. జనవరి మొదటి వారంలో కొన్ని రాష్ట్రాల్లో అసహజమైన రీతిలో పక్షులు ముఖ్యంగా బాతులు, కోళ్లు, కాకులు ఇతర అడవి పక్షులు పెద్ద సంఖ్యలో చనిపోవడం రాగల ప్రమాదానికి ఒక సంకేతం ఇచ్చినట్లయింది. రాజస్థాన్, మధ్య ప్రదేశ్‌లలో కాకులు ఎక్కువగా చనిపోయాయి. కేరళ లోని కొట్టాయం, అలప్పుజాలలో బర్డ్ ఫ్లూ వ్యాధి కారకాలు బయట పడగానే 2015 జాతీయ ఏవియన్ ఇన్‌ఫ్లూయంజా ప్రణాళిక ప్రకారం వైరస్ సోకినట్లు భావించి ముందస్తు జాగ్రత్తగా కోళ్లు, బాతులతో సహా వేలాది పక్షులను ఖననం చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు కూడా దీనితో అప్రమత్తమయ్యాయి. ఈ వైరస్ ఎక్కువగా వలస పక్షులు, అడవి పక్షుల నుండే సంక్రమిస్తుంది. శీతాకాలంలో ఇది పెంపుడు పక్షులకు కూడా సోకే/వ్యాపించే అవకాశం ఎక్కువ. పౌల్ట్రీ పరిశ్రమలే కాకుండా ఇంటి దగ్గర పెంచుకునే పక్షులకు టీకాలు వేయ డం జీవభద్రతకు సంబంధించి అన్ని చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. అసలే పండగల సీజన్. కోడి మాంసం ప్రియులకు ఏవియన్ ఇన్‌ఫ్లూ యంజా ఒక శాపంలా మారింది. అయితే కోడి మాంసాన్ని బాగా ఉడకబెట్టి తీసుకుంటే ఎలాంటి సమస్యా వుండకపోవచ్చు. అలాగని ఈ వైరస్ ముప్పును తక్కువగా అంచనా వేయరాదు. కోడిపందేల 'మజా'ను ఆస్వాదించే పనిలో మునిగివున్న పాలక, ప్రధాన ప్రతిపక్ష వర్గీయులకు అటు ప్రజలకు సోకే కరోనా గురించిగాని ఇటు కోళ్లకు సోకే ఏవియన్ ఫ్లూ గురించి గాని పట్టించుకునే తీరిక వుందా అన్నది ప్రశ్నార్థకమే.

# పూలే అంబేడ్కర్ భావజాల వ్యాప్తి ముసుగులో, మెజారిటీ నాయకులు ఈవెంట్స్ మేనేజర్లుగా మారడం విచారకరం : ఎఐడిఆర్ఎఫ్





ఆకర్షణీయమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారుగానీ, నిరంతరం పోగొట్టుకున్న హక్కులను పరిరక్షించుకోవడానికి సామాజిక పోరాటాలను నిర్వహించడం లేదు. బ్రాహ్మణీయ భావజాలం ఎదుర్కొనడానికి కార్యాచరణ ప్రణాళిక చెయ్యకుండా ఎంతసేపు చెప్పిందే అదే పనిగా చెబుతూపోతున్నారు గానీ, త్యాగశీలి కాన్షీరామ్ బాటలో నడవటానికి ప్రయత్నం చేయడం లేదు.

ఎప్పుడైతే ఒక ఆర్గనైజేషన్ కేవలం నాలుగు గోడల మధ్య తమను తాము బంధించుకొని మేధోమధనం పేరుతో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించుకుంటూ లేక కొంతమంది వ్యక్తులకు సంబంధించిన, ఎజెండాలను మాత్రమే పరిగణలోకి తీసుకొని, మొత్తం మూలవాసుల హక్కుల నిర్మూలనను అడ్డుకొనడానికి శాయశక్తులా తమకున్న అన్ని వనరులను ఉపయోగించి, సామాజిక పోరాటంతో పెద్దఎత్తున ధర్నాలు, ర్యాలీలు, బహిరంగ నిరసన ప్రదర్శనలు చేయడానికి మాత్రం ఆసక్తి చూపడం లేదు కదా! కనీసం ఆ దిశలో ఆలోచన కూడా చేయుడం లేదు. ఇదే అత్యంత విషాదకరమైన విషయము.

గతంలో నేను ప్రస్తావించిన అంశంలో సేఫ్ జోన్ ఉద్యమాలే కొంపలు ముంచుతున్నాయి లేక మత, కుల రాజకీయాలు వినాశనానికా? వికాసానికా? అనే పుస్తకంలో నేను రాసిన అంశాలతో సహా, ప్రస్తుతం వ్యక్తిగత మతవిశ్వాసాలతోనే రోజుకోక హక్కు పోగొట్టుకుంటు నప్పటికి తిరుగుబాటు చేయకపోవడానికి కారణం వారిలో గూడు కట్టుకున్న మతఛాందస బానిసత్వ భావాలే ముఖ్య కారణాలు.

సమాజంలో ప్రస్తుతం జరుగుతున్న సామాజిక పోరాటాలను అర్థం చేసుకోలేక పోవడమే సామాజిక పక్షవాత వైఫల్యం.

రెండు శాతం ఉన్న సిక్కులు, భారత ప్రభుత్వానికి చెమటలు పట్టిస్తున్నారంటే, దానికి వారికున్న సామాజిక పోరాట చరిత్రే ముఖ్యకారణం. ఢిల్లీ మహానగరంలో గడ్డకట్టే చలిని కూడా లెక్క చేయకుండా అకుంఠిత దీక్షతో వ్యవసాయ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా తమ డిమాండ్లను నెరవేర్చుకుంటానికి నిరంతర పోరాటం చేస్తున్నారు. వారు నమ్మిన మత సిద్ధాంతం కానీ లేక వారు గతంలో విప్లవానికి సంబంధించిన స్ఫూర్తి కారణమై ఉండాలి.

నూతన వ్యవసాయ చట్టాలు గంగా జలమంత పవిత్రమైనవి-మోదీ చెప్పుతుంటే, సుప్రీం కోర్టు గంగాజలం 3 శాతమే పవిత్రమైనదని 97% కలుషితమైనది ప్రకటన చేసింది. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ చట్టాలను ఉపసంహరించుకుంటుందా లేక సుప్రీంకోర్టుగా ఉపసంహరించ మంటారా అని కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. ఇప్పుడు కోర్టు స్టే విధించినప్పటి వారు పోరాటం వీడలేదు.

భారతదేశ జనాభాలో 13% ఉన్నా ముస్లింలు, భారతీయ జనతా పార్టీ ప్రవేశపెట్టిన ఎన్ఆర్సి, సిఎఎకి వ్యతిరేకంగా మొత్తం సమాజాన్ని ప్రభావితం చేసే విధంగా సామాజిక పోరాటం చేశారు. అలాగే ఆంధ్రప్రదేశ్ లో ఒక ముస్లిం కుటుంబం ఆత్మహత్య చేసుకుంటే స్వయంగా ముఖ్యమంత్రే వారింటికి వెళ్లి 25 లక్షలు ఇచ్చే విధంగా ఓ పెద్ద విప్లవ పోరాటం చేయగలిగారంటే దానికి కారణం వారు నమ్మిన మత విశ్వాసం వారిని సంఘటిత శక్తిగా మార్చింది.

సిక్కులు ముస్లింలు నిర్వహిస్తున్న అన్ని రకాల సామాజిక పోరాటంలో మహిళలు అగ్రభాగాన నిలుస్తున్నారు, ఆదర్శవంతంగా ఉన్నారు, మొత్తం సమాజాన్ని ఆలోచింప జేసేవిగా సామాజిక స్ఫూర్తి కనబడుతుంది.

భారతదేశంలో సుమారు 21% జనభాపైగా ఉన్న దళితులు మనువాద పార్టీలు కుట్రపూరితంగా, తమ పూర్వీకులు తెచ్చిన హక్కులను నిర్వీర్యం చేస్తూ ఉంటే, నిమ్మకు నీరెత్తినట్టు, నిస్పృహతో చేష్టలుడిగినట్లు మౌనమునులుగా ఉన్నారు తప్ప, కనీసం ప్రతిఘటన పోరాటాలు చేయాలన్న ఆలోచన లేని అచేతనములో ఉన్నారు. బహిరంగ పోరాటాలు చేయాలన్నా కనీస ఆలోచన లేని బానిసత్వం భక్తిలో ఉన్నారు.

ఒక ప్రక్క సిక్కులు, ముస్లింలు సంఘటితంగా పోరాటాలు చేస్తుంటే క్రైస్తవ మతం స్వీకరించిన దళితులు మాత్రం ఈ రాజ్యం మనది కాదు మనం పాలక కులాలచేత పరిపాలించబడాలని కుమిలి, కుమిలి కన్నీటి ప్రార్థనలు చేస్తున్నారు తప్ప. డిసెంబర్ 25 వ తారీఖున జీవో నెంబర్ 77తో ఉన్నత విద్యను అభ్యసించాలనే బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల ఉపకారవేతనాలకు రద్దు చేస్తే, కనీసం స్పందన లేకుండా ఉన్నారంటే సామాజిక స్పృహ పూర్తిగా మృగ్యం అయ్యింది.

మాజీ ప్రధానమంత్రి నెహ్రూ " క్రైస్తవులకు వ్యతిరేకంగా ఎవరో ప్రవర్తించకూడదని, వారు నిద్రపోతున్న సింహాలని, కనుక మా జోలికి వస్తే కబడ్దార్, మేము నిద్రపోతున్న సింహాలు అని ఇటీవల క్రైస్తవ ఉద్యమకారిణి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. అమ్మా! వారు నిద్రపోతున్న సింహాలయితే ఎప్పటికైన్నా లెగుస్తారు. వాళ్ళు మత గాఢ సుప్తావస్థలో ఉన్నారు. వారు రెండవ రాకడతోనే మరల తిరిగి లేస్తారు కానీ ఇప్పుడు అయితే లేచి తిరుగుబాటు చేద్దామన్నా పరిస్థితుల్లో అయితే క్రైస్తవ సమాజం లేదు. వారు బ్రదర్ అనిల్ కుమార్, కల్వరి సతీష్ లాంటివారి వారి బోధనలకు బానిస అయిన తర్వాత, వారి వలలలో చిక్కిన చేవలకు, వారి బోధనలను నెత్తికెక్కించుకున్న గొర్రెలకు విమోచన అంత తొందరగా రావడం అనేది సాధ్యం కాదు.

ఎస్సీ ఎస్టీలు ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం ఏర్పాటుకు వందకు, వంద శాతం ఓట్లు వేసినందుకు, ఎస్సీ, ఎస్టీల 13 స్కీమ్స్ పూర్తిగా రద్దు చేస్తే కనీసం, ఆ అంశాలపై పోరాడటానికి నాయకులకు ధైర్యం, చిత్తశుద్ధి లేదు.

ఆంధ్రప్రదేశ్లో భ్రష్టు పట్టిన బహుజన రాజకీయాలు

దళిత మహాసభ ప్రారంభించిన పూలే అంబేద్కర్ సామాజిక ఉద్యమం,

తదుపరి కాలంలో బామ్ సెఫ్, బిఎస్పీ పనితీరుతో పూలే అంబేద్కర్ సామాజిక ఉద్యమం బలోపేతం అయింది. ఆ క్రమంలోనే, మనువాదైన చంద్రబాబు తన కులాధిక్యత కుట్రతో వర్గీకరణ ఉద్యమాన్ని బలోపేతం చేశారు. దరిమిలా బహుజనులు సాధించాలనుకున్న రాజ్యాధికారం కుక్కలు చింపిన విస్తరిలా తయారయ్యింది. బ్రాహ్మణ బావజాలం వర్గీకరణ ఉద్యమాన్ని, వర్గీకరణ వ్యతిరేక ఉద్యమాన్ని బలోపేతం చేశారు, మరో మనువాది రాజశేఖర్ రెడ్డి. కమ్మ, రెడ్డి పాలకుల కుట్ర వల్లనే వేలమంది చెంచాలు సామాజిక ఉద్యమాన్ని పూర్తిగా భ్రష్టు పట్టించారు.

తెలుగుదేశం, వామపక్షాలు, జనసేన, బిజెపి స్పాన్సర్ చేస్తున్న అమరావతి రాజధాని ఉద్యమం పేరుకు మాత్రమే బహుజన నాయకుల ఉద్యమం. అది పూర్తిగా చంద్రబాబు అండతో సంవత్సరంపైగా ధర్నాలు చేయడం జరగుతునే ఉంది. తెలుగుదేశం నిర్వహిస్తున్న బహుజన ఉద్యమాన్ని అడ్డుకోవడానికే వైసిపి ప్రభుత్వం కూడా దాన్ని గట్టిగా ఎదుర్కొనడానికి బహుజనుల పేరుతో మరొక శిబిరం వంద రోజుల పైగా నుండి మరొక శిబిరాన్ని నిర్వహిస్తుంది.

అమరావతి మాత్రమే రాజధానిగా ఉండాలనే పోరాటం చేసే బహుజన నాయకులకుగానీ, అమరావతి ఎటువంటి పరిస్థితులలో రాజధానిగా వద్దు అని పోరాటం చేసే బహుజన నాయకులు సాంఘీక సంక్షేమ శాఖను నిర్వీర్యం చేసినందుకుగానీ, వాస్తవంగా 13 స్కీములు రద్దు పైన పోరాటం చేయకుండా కమ్మ,రెడ్డి ప్రయోజనాల కోసం మాత్రమే పోరాటం చేయడమే, ఈ దశాబ్దంలో దళితులు చేసుకున్న అత్యంత దౌర్భాగ్యమైన విషయము. రెండు శిబిరాలలోని నాయకులు బహుజన రాజ్యాధికారకాంక్ష ఎజెండాను తుంగలో తొక్కారు.

రెండు శిబిరాల్లో పనిచేస్తున్న చెంచాలు మాత్రం, ఎటువంటి పరిస్థితుల్లో వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిన 13 స్కీములు గూర్చి గాని, తెలుగుదేశం శిబిరంలో ఉన్న వారు రాజధానిలోని పేదలకు కేటాయించిన ఇళ్ల స్థలాల గురించిగానీ, ఇంగ్లీష్ మీడియం గురించిగానీ ఏ శిబిరంలో కూడా మాట్లాడటం లేదంటే ఇంత కంటే దౌర్భాగ్య ఉద్యమాన్ని ఈ మాదిరిగా భ్రష్టు పట్టించడం చరిత్రలో ఎక్కడా జరగలేదు.

స్వచ్ఛమైన నైతికత కలిగిన సంఘ నాయకుడు ఏ విధంగా ఉండాలి?

బహుజన రాజ్యాధికార సాధన మాత్రమే లక్ష్యంగా కలిగి ఉండేటట్లు పోరాటాలు చేయవలసిన బాధ్యత కలిగి ఉండి, ప్రతి ఎన్నికలలో పోటీ చేసేటట్లు సిద్ధంగా ఉండాలి.

గత తెలుగుదేశం పాలనలో తెలుగుదేశం పాలనలో బహుజనులు ఎదుర్కొన్న ఘోర అకృత్యాలపై పచ్చఛానల్స్ లో, పచ్చపత్రికలలో చంద్రబాబు పాలనపై విమర్శ చేయగలిగి ఉండాలి. వైసీపీ ప్రభుత్వాన్ని బలపరుస్తున్న మీడియాలో వైసీపీ చేస్తున్నా నిరంకుశ విధానాలు, బహుజనులకు వ్యతిరేకంగా తీసుకుంటున్న నిర్ణయాలకు వ్యతిరేకంగా, ధైర్యంగా మాట్లాడగలగాలి. ఫేస్ బుక్ లైవ్లో బహుజన యువతను ప్రభావితం చేసే విధంగా నిర్మాణాత్మకమైన సామాజిక పోరాటం చేసే విధంగా ప్రభావితం చేయకుండ, వారి శక్తిని నిర్వీర్యం చేసే విధంగా, ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే, ఆ ప్రభుత్వానికి ఎలాంటి ఇబ్బందులు కలగనీయకుండా డైవర్షన్ టెక్నిక్స్ తో సామాజిక ఉద్యమ స్ఫూర్తిని మంట కలుపుతున్నారు.

వాస్తవంగా చీరాల కిరణ్ కుమార్ను చంపినప్పుడు, రాజమండ్రి, విశాఖపట్నంలో జరిగిన అవమానీయమైన సంఘటనలపై బహుజన యువత నిశ్చేష్టులై ఉండటం ఆశ్చర్యాన్ని కలిగించక మానదు. దానికి కారణం బహుజన శక్తిని తాకట్టు పెట్టడమే.

ప్రజా సంఘాలు ఒక కార్యక్రమం నిర్వహించిన తర్వాత, ఆ కార్యక్రమ ఖర్చుల వివరాలు సంఘానికి తెలపవల్సిన బాధ్యత కలిగిన స్వచ్ఛమైన నాయకుడుపైన ఉన్నది.

ఈమధ్య నిర్వహిస్తున్న కార్యక్రమాలను పరిశీలించినట్లయితే బహుజనులు ఎందులో తక్కువ కాదు అన్న రీతిలోనే, కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆ కార్యక్రమానికి ఆయన మొత్తం ఖర్చు ఎంత? ఎవరెవరు ఏ విధంగా సహాయం చేశారు? వారి వివరాలు సంఘానికి తెలపవల్సిన బాధ్యత ఆ సంఘం నాయకుడుపైన తప్పనిసరిగా ఉంది. అలా చేయనట్లయితే ఆ కార్యక్రమ ఖర్చులను పాలక కులాల పార్టీలు భరిస్తున్నాయని భావించవలసి వస్తుంది.

ఎలాగైతే బుద్ధుడు, క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే, మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేద్కర్, పెరియార్, కాన్షిరామ్ సమాజాన్ని తమవెంట తిప్పుకొని అన్ని సామాజిక దుర్మార్గాలపై పెద్ద ఎత్తున బహిరంగ పోరాటం చేశారో అదేవిధంగా బహుజన సమాజం కూడా సామాజిక పోరాటాలు చేస్తేనే సమస్యలు పరిష్కారమవుతాయి.లి

త్యాగ పూరితమైన పోరాటాలే సత్ఫలితాలు ఇస్తాయి. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ బతికిందంటే దానికి 13 మంది బలిదానం చేయబట్టే ఆ యాక్టు తిరిగి బతికింది. ఢిల్లీలో సిక్కు సమాజం గడ్డకట్టే చలిలో రోజు కొంతమంది బలిదానం చేస్తున్నారు కనుకనే ఆ ఉద్యమం విజయపథం వైపుకు దారితీస్తుంది. త్యాగం చేయకుండా హక్కులు తిరిగి రావు. సమిష్టిగా బహుజనులు ఉద్యమం చేయకపోతే, బహుజన రాజ్యాధికారం సాధ్యం కాదు.

బేతాళ సుదర్శనం

**ఆల్ ఇండియా దళిత రైట్స్ ఫోరం ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ ప్రెసిడెంట్.**

## విచ్చేసింది

హేమంతవేళ
సీమంతపు పడతి వోలె
ధాన్యరాశులను మోస్తున్న
నిండుగర్భాల లోగిళ్ళలో
రమణులంతా అలవోకగా
హరివిల్లును ఇలపై నిలపగా

పాత కష్టాలు బూడిదై
భవిత విరబూయాలని
చాటున్న సామగ్రికి
రెక్కలు రాగా భోగిమంటలై
ఇలను అలరించెనుగా!

ఆశలవిహారం చేసినా
హద్దుల దారం వీడొద్దనే
పతంగాలు
బాలారిష్టాలు తొలగాలనే
భోగిపళ్ళు


తెలియని గాథలు తెలిపే
బొమ్మలకొలువులు
రేగిపండ్ల వడ్డాణం చుట్టుకొన్న
గొబ్బిదేవతలతో
అందరి లోగిళ్ళు
సరదాల సందళ్ళు కాగా

మకరరాశి ముదిత
భానునికి కన్ను గీటగా
సంబరాల సంక్రాంతి వచ్చింది
ఊరూవాడా పులకించింది...

# రాయలసీమ జిల్లాలో వేప చెట్లకు డై బ్యాక్ డిసీజ్




అనంతపురం,జనవరి 13, ప్రజాపాలన :వేప తెగులు టీ మస్కిటో బగ్, హెలో పెల్టిస్ ఆంటోని అనంత పురం జిల్లాలోని చాలా ప్రాంతాల్లో, టీ మస్కిటో బగ్ వల్ల వేప చెట్లు అనారోగ్యానికి గురయ్యాయి. తత్ఫ లితంగా, ఆకులు మొలకెత్తిన దశ లోనే వంకరగా చనిపోతాయిబీ చివ రకు మొత్తం చెట్టు నాశనంలో ముగుస్తుంది. ఈ వైపరీత్యంతో రైతులు ఆందోళన చెందుతున్నారు . వారు వ్యవసాయ శాఖ జోక్యం కోరినప్పుడు, వేప చెట్లు అటవీ శాఖ పరిధిలో ఉన్నాయని చెబుతారు. మరియు అటవీ శాఖ అధికారులకు ఎలా ఎదుర్కోవాలో తెలియదు. ప్రాణాంతకమైన డైబ్యాక్ వ్యా నుండి వేప చెట్లను కాపాడటానికి ప్రభుత్వం మరియు స్వచ్ఛంద సంస్థలు రక్షించడానికి స్వచ్ఛంద ముందుకు వచ్చి సమాజ శ్రేయస్సు కోసం నివారణ చర్యలు చేపట్టాలి వేప ఒక అద్భుత జాతిగా పరిగణించబడుతుం, ఇది కాలుష్యం, అటవీ నిర్మూలన, నేల కోత మరియు పెరుగుతున్న ఉష్ణోగ్రతలు వంటి ప్రధాన ప్రపంచ సమస్యలను తొలగించగలదు. మరియు శాస్త్రవేత్తలు దాని పెద్ద-స్థాయి పరిరక్షణ ఈ గ్రహంలోని ప్రతి వ్యక్తికి ప్రయోజనం చేకూరుస్తుంది. అయితే, గత కొన్ని నెలలుగా, రాయలసీమ లోని కొన్ని ప్రాంతాల్లో వేప జాతులు ఈ వ్యాకి బలైపోయాయి. నగ రానికి చెందిన పర్యావరణవేత్తల బృందం గుత్తి, గుంతకల్, పామిడి, కల్లూరు , శింగనమల, మండ లాల్లో గౌతమ్ బుద్ధ డెవలప్మెంట్ సొసైటీ, ప్రజా సైన్సు వేక ప్రజలను చైతన్య పరచే కార్యక్రమాన్ని ప్రరంభించింది గుత్తి మండలంలో మరియు ఇతర గ్రామాలలో ఈ వ్యా ద్వారా అంతరించి పోతున్న వేప చెట్లను కాపాడేందుకు శ్రీకారం చుట్టింది. గ్రామీణ ప్రాంతాల్లో ఈ సమస్య గురించి అవగాహన తీసుకురావడా నికి, ఈ బృందం ఈ విలువైన జాతులను కాపాడే పద్ధతులపై స్థానిక ప్రజలకు జ్ఞానాన్ని అందించింది. గత కొన్ని నెలలుగా, వాలంటీర్లు జిల్లా మరియు కర్ణాటక ఇతర ప్రాంతాలలో ప్రభావితమైన వేప చెట్లకు చికిత్స చేస్తున్నారు. గ్రామాల సరిహద్దులో ఉన్న ప్రధాన రహదారులు మరియు రహదారులపై వందలాది చెట్లను కాపాడారు. పరిశోధన అధ్యయనాలు ఏపీ చాలా ప్రదేశాలలో డై బ్యాక్ వాధ్యి ఎక్కువగా ఉన్నట్లు వెల్లడించాయి. కొమ్మలు లేదా పువ్వులు ముడతతో లేదా దాని పండ్లు పూర్తిగా కుళ్ళిపోవడంతో లక్షణాలు స్పష్టంగా కనిపిస్తాయి. అయితే, ఇ ఒక స్థానిక తెగులు, జేబుల్లో దొరుకుతుందని వ్యవసాయ కీటక శాస్త్రవేత్తలు మరియు లయన్స్ క్లబ్, జన విజ్ఞాన వేదిక సంయుక్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ యం . సురేష్ బాబు, లయన్ యం విరూ



పాక్ష రెడ్డి తెలిపారు. "ఇది ప్రధానంగా షాట్ హెూల్ బోర్ వ్యా (ఒక ప్రధాన తెగులు), ఇక్కడ కీటకాలు కొమ్మలలో చిన్న రంధ్రాలను, కాండం భాగాన్ని కలిగి ఉంటాయి తరువాత, రంధ్రాలు ఫంగస్‌కు ప్రవేశ కేంద్రంగా మారుతాయి. ప్రారంభ దశలో చికిత్స చేయక పోతే, అ చెట్ల మరణానికి కారణమవుతుంది. అన్ని వయసుల పరిమాణాల జాతులు ఈ సమస్యతో బాధపడతాయని పర్యావరణ నిపుణులు అంటున్నారు. వేప ఒక సతత హరిత ఆకురాల్చే చెట్టు, ఇది ప్రపంచ పర్యావరణ సమస్యలను పరిష్కరించడానికి ప్రస్డి చెం, అయితే ఇ సూక్ష్మజీవుల వ్యాధుల నుండి విముక్తి పొందదు. ఈ వ్యా భయంకరమైన వృ తో వ్యాపిస్తుంది మరియు చాలా వేగంగా నియంత్రించాల్సిన అవసరం ఉం. తీవ్రంగా ప్రభావితమైన చెట్లలో, పండ్ల ఉత్పత్తిలో 100 శాతం నష్టం ఉం.నిప్రాజెక్ట్ ట్రీ నిర్వాహకులు దీపు జిమ్మీ జోయల్ ఇలా అన్నారు, "మేము ఈ ప్రచారాన్ని అనంతపురం జిల్లాలోని కొన్ని గ్రామాలకు తీసుకువెళ్ళాము. ఈసారి అనేక చెట్లను కాపాడగలిగాము అని సంస్థ కార్యదర్శి హెరిటేజ్ ఇన్ఫ్రా - వైష్ణవ శ్రీనాథ్ వివరించారు . ఇటీవల, ట్రీ లైఫ్ అడ్వెంచర్ నిర్వహించిన శిరంలో, ప్రజలు ఈ ప్రచారంలో పాల్గొనడానికి ముందుకు వచ్చారు. వ్యాధి చికిత్సకు స్థానికంగా ళంచే మందులను ఎలా ఉపయోగించవచ్చో మేము చూపించాము. వాస్తవానికి, స్థానిక నివాసి అయిన చాంద్ బాషా , బి ఇస్మాయిల్ , డాక్టర్ కరీమ్ ఖాన్, శ్రీ జిలాన్ ఖాన్, కేంద్రీయ విద్యాలయాలు మరియు రైల్వే ఇన్స్టిట్యూట్ పెన్షనర్ల సంఘం అవగాహన తీసుకురావడానికి చేయుట నిస్తున్నారు

## కరోనా వ్యాక్సినేషన్‌లో జర్నలిస్టులకు ప్రాధాన్యత

### ఏపీయూడబ్ల్యుజే డైరీ ఆవిష్కరణలో కలెక్టర్ ఇంతియాజ్




**విజయవాడ, ప్రజా పాలన:** ఈ నెల 16వ తేదీ నుంచి ప్రారంభం కానున్న కరోనా వ్యాక్సినేషన్ ప్రక్రియలో జర్నలిస్టులకు కూడా ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు కృష్ణా కలెక్టర్ ఏ.యండి. ఇంతియాజ్ హామీ ఇచ్చారు. విజయవాడ ప్రెస్ క్లబ్ లో బుధవారం ఎపియుడబ్ల్యుజె కృష్ణా అర్బన్ యూనిట్ ముద్రించిన మీడియా డైరీ-2021 ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా మహమ్మారి నివారణకు ప్రభుత్వం చేపట్టిన చర్యల్లో జర్నలిస్టుల సహకారం, కృషి అభినందనీయమన్నారు. ఈ నెలలో ప్రారంభం కానున్న వ్యాక్సినేషన్ కార్యక్రమంలో ప్రభుత్వ గైడ్ లైన్స్ ప్రకారం ఫ్రంట్ లైన్ వారియర్స్ కు విభాగాల వారి ఇచ్చే ప్రాధాన్యతల్లో జర్నలిస్టులకు ప్రత్యేక శిబిరం ఏర్పాటు ద్వారా వ్యాక్సిన్ అందిస్తామన్నారు. అలాగే అక్రిడేషన్ మంజూరులో ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లాలో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, ముఖ్యంగా ప్లాస్టిక్ వినియోగం అరికట్టేందుకు, కాలువల్లో మురుగు, చెత్త తొలగింపుకు తీసుకున్న చర్యలు సత్ఫలితాలిచ్చాయన్నారు. ఐజేయు ఉపాధ్యక్షులు అంబటి ఆంజనేయులు మాట్లాడుతూ సమగ్ర సమాచారంతో ముద్రించిన ఎపియుడబ్ల్యుజె కృష్ణా అర్బన్ డైరీ జర్నలిస్టులకు, రాజకీయ నాయకులు, అధికారులకు కరదీపిక వంటిదన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిస్కారంలో కృష్ణా కలెక్టర్ ఇంతియాజ్ కృషి మరువలేనిదని కొనియాడారు. ఎపియుడబ్ల్యుజె కృష్ణా అర్బన్ అధ్యక్షులు చావా రవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నిమ్మరాజు చలపతిరావు, సీనియర్ జర్నలిస్ట్ షేక్ బాబు, కృష్ణా అర్బన్ కార్యదర్శి కొండా రాజేశ్వరరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్, డైరీ ఆవిష్కరణ



**తాడేపల్లి, జనవరి 13 (ప్రజాపాలన) :** ప్రతి సంవత్సరం రెవెన్యూ డైరీని రాష్ట్ర ముఖ్యమంత్రి గారిచే ఆవిష్కరించి కోవడం ఆనవాయితీగా వస్తున్నందున, ఈ రోజు రెవిన్యూ డైరీ-2021ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌ 11 శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు తాడేపల్లి లోని వారి క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌ11 శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు డైరీ ని పూర్తిగా పరిశీలించిన పిదప డైరీలో చాలా ముఖ్యమైన విషయాలు పొందుపరిచారని, ప్రత్యేకంగా ల్యాండ్ ఇష్యూస్ పై ఎప్పటికప్పుడు ప్రభుత్వం నుండి విడుదలవుతున్న కొత్త కొత్త జిఓలతో సహా కూలంకషంగా రెవెన్యూ డైరీని ప్రభుత్వ ఉద్యోగులకు, రెవెన్యూ ఉద్యోగులకు అందరికీ కూడా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ బొప్పరాజు గారు మాట్లాడుతూ ఇటీవల గౌ11ముఖ్యమంత్రి గారు 100 సంవత్సరాల క్రితం చేసిన భూ సర్వేను ఇప్పుడు రీ సర్వే చేయాలనే సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారని దానికి గౌ11ముఖ్యమంత్రికి ఏపీఆర్ఎస్ఏ పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నామని, దీనిద్వారా రాష్ట్రంలో ఉన్న భూ సమస్యలకు చెక్ పెట్టవచ్చునని తెలిపారు. రీ సర్వే ద్వారా రెవెన్యూ శాఖలో ఎన్నో ఏళ్ల నుంచి పరిష్కారం కాకుండా ఉన్నటువంటి ఎన్నో సమస్యలు పరిష్కారం కావడానికి ఒక మార్గం సుగమమైందని అలాగే రీ సర్వే జరిపేటప్పుడు రెవెన్యూ ఉద్యోగులు ఎక్కడ కూడా ఒత్తిడికి లోను చేయకుండా వారికి తగినటువంటి స్వేచ్ఛ ఇచ్చినట్లయితే రీ సర్వే ప్రోగ్రాం అత్యంత విజయవంతంగా పూర్తి చేయగలరని ఈసందర్భంగా రెవెన్యూ ఉద్యోగుల అందర్నీ కూడా ఈ సర్వేలో చక్కగా సమన్వయపరుస్తూ ముఖ్యమంత్రి గారు ఇటువంటి కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ఏపీఆర్ఎస్ఏ పక్షాన ఒక రిప్రజెంటేషన్ సమర్పిస్తూ రీ సర్వే సందర్భంగా మా సంఘం ద్వారా కొన్ని సలహాలు, సూచనలు ఉన్నాయని వాటిని పరిగణనలోకి తీసుకోవాలని ప్రత్యేకంగా సెటిల్‌మెంట్ చేసేటప్పుడు తగిన స్థాయి అధికారులు, శిక్షణ అవసరమని అదేవిధంగా 2 మండలాలకు ఒక యూనిట్, 10 మండలాలకు డివిజన్ స్థాయిలో ఒక యూనిట్, జిల్లా స్థాయిలో కో ఆర్డినేషన్ కొరకు ఒక యూనిట్ పెట్టడం ద్వారా రెగ్యులర్ విధులకు ఎటువంటి ఆటంకం కలుగకుండా ఉంటుందని, ప్రత్యేక యూనిట్లు ఏర్పాటు ద్వారా రీ సర్వే మొత్తం విజయవంతంగా నిర్వహించవ చ్చన్ని తెలిపారు. వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి రెవెన్యూ అసోసియేషన్ సలహాలు, సూచనలు తప్పకుండా పరిశీలించాలని వారి అదనపు కార్యదర్శి ధనుంజయ రెడ్డిని ఆదేశించారు. ఈ సందర్భంగా రెవెన్యూ డైరీని తయారుచేయడంలో కీలకపాత్ర పోషించిన ముఖ్యులలో కర్నూలు జిల్లా అధ్యక్షుడు గిరి కుమార్ రెడ్డిని, రాష్ట్ర స్పోర్ట్స్ కల్చరల్ సెక్రెటరీ నరసింహారావును ముఖ్యమంత్రిచే సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీఆర్ఎస్ఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేబ్రోలు కృష్ణ మూర్తి, స్పోర్ట్స్, కల్చరల్ సెక్రెటరీ నరసింహారావు, కోశాధికారి గిరి కుమార్ రెడ్డి, ఉపాధ్యక్షులు.. శ్రీనివాస్, విజయసింహారెడ్డి, సుశీల తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భోగి సంబరాలు



**కారంపూడి, ప్రజాపాలన :** భోగి పండుగ మండలంలోని ఘనంగా భోగి సంబరాలు జరుపుకున్నారు భోగి పండుగ అనేది ఆంధ్రులు జరుపుకునే ఒక ముఖ్యమైన పండగ ఆంధ్రులకు పెద్ద పండుగ జరుపుకునే మూడు రోజులు సంక్రాంతి పండుగలో మొదటి రోజున భోగి అంటారు భోగి పండుగ సాధారణంగా జనవరి 13న వస్తుంది సూర్యుడు రోజు రోజుకి భూమికి దక్షిణం వైపుగా కొద్దికొద్దిగా దూరమవుతూ దక్షిణ అర్ధగోళంలో భూమికి దూరంగా ఉండటం వలన భూమిపై బాగా చలి పెరుగుతుంది




ఈ చలి వాతావరణాన్ని తట్టుకునేందుకు ప్రజలు కోసం భగభగమండే చలిమంటలు వేసుకునేవారు ఉత్తరాయణం ముందు రోజుకి చలి విపరీతంగా పెరగడం ఈ చలిని తట్టుకునేందుకు భగభగ మండే మంటలు వేయడం వలన ఈ రోజుకి భోగి అని పేరు వచ్చిందిచలి కాలంలో అత్యంత చల్లగా ఉండే రోజు భోగి రోజున ఆంధ్రుల మంటలు వేసి చలి కాచుకుంటూ వారు ఈ మంటల్లోనే భోగి మంటలు అ0టారు భోగిమంటలకు ఎక్కువగా తాటి ఆకులను ఉపయోగిస్తారు మండల ప్రజలు తెలిపారు.

# రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

### ఎంపీ శ్రీ కృష్ణ దేవరాయలు







**పెదకూరపాడు, ప్రజాపాలన :** పెదకూరపాడు మండలం, బలుసుపాడు గ్రామంలో.. అంగరంగ వైభవంగా జరుగుతున్న సంక్రాంతి సంబరాల్లో.. నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు సంక్రాంతి పండుగ సంస్కృతి కార్యక్రమాల్లో..ఉత్సాహంగా పాల్గొని, పండగ వాతావరణాన్ని రెట్టింపు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. దేశ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలుగా మన పండుగలు నిలుస్తాయని అన్నారు. కోలాహలంగా ఇంత పెద్ద ఎత్తున జరుగుతున్న ఈ వేడుకల్లో పాల్గొనటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రజలందరికీ శుభాలు కలగాలని, పాడి, పంటలు, ధాన్యపు సిరులు, సకల సౌభాగ్యాలు కలగాలని..కోరుకుంటూ.. భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## డీజీపీ వ్యాఖ్యలు బెదిరించేలా ఉన్నాయి: జవహర్

**అమరావతి, జనవరి 13 (ప్రజాపాలన) :** దేవాలయాలపై జరిగిన దాడులపై డీజీపీ సవాంగ్ చేసిన వ్యాఖ్యలు భక్తుల్ని, పౌరుల్ని బెదిరించే విధంగా ఉన్నాయని మాజీ మంత్రి, టీడీపీ నేత జవహర్ విమర్శించారు. ఆయన మీడియాతో మాట్లాడారు. 'డీజీపీ వ్యాఖ్యలు ప్రతిపక్షాలపై దుష్ప్రచారంగా ఉంది గాని దేవాలయాల్ని రక్షించే విధంగా లేదు. వైసీపీ కక్షసాధింపు రాజకీయాల్ని కప్పిపెట్టే విధంగా ఉంది. నేరస్థుల్ని ఇంతవరకు ఎందుకు పట్టుకోలేదు? ఏపీ పోలీసులకు సాంకేతిక పరిజ్ఞానంలో నైపుణ్యం లేదని, సామర్థ్యంలేదని టీడీపీ ఎన్నడూ ఆరోపణలు చేయలేదు. ప్రతిష్టాత్మక ఏపీ పోలీస్ వ్యవస్థపై జగన్ రెడ్డి పార్టీ నేతల ఒత్తిడులకు అధికంగా తలవంచడం వల్ల ప్రతిష్టకు భంగం వాటిల్లు తున్నది. ఇప్పుడైనా ఒత్తిడులకు లొంగ కుండా చట్టానికి డీజీపీ పెద్దపీట వేస్తే వారికి గౌరవం పెరుగుతుంది. అలా కాకుండా వైసీపీ నేతల అవినీతిని ప్రశ్నించిన వారికి శిరోముండనాలు చేస్తే ఫలితం రాదు. ఫిర్యాదులు చేసే భక్తుల్ని, పౌరుల్ని, పత్రికల్ని, ప్రతిపక్షాల్ని బెదిరిస్తే ప్రతిష్ట పెరగదని గుర్తించాలన్నారు.

## శ్రీశైలం ముంపు బాధితులకు అండగా నిలబడితే అరెస్టులు చేస్తారా : జనసేనపార్టీ



గోనెగండ్ల ప్రజాపాలన న్యూస్:- శ్రీశైలంలో భూములు కోల్పోయిన భూనిర్వాసితులకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలని శాంతియుతంగా కర్నూలు కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న జనసేన పార్టీ నాయకులు పవన్ కుమార్, మైనారిటీ నాయకులు ఆర్షద్ లను అక్రమంగా అరెస్ట్ చేయడం సిగ్గుచేటని న్యాయం కోరితే ఆరెస్టులు చేస్తారా అని జనసేనపార్టీ గోనెగండ్ల మండల సమన్వయకర్త ఖాసీం సాహెబ్, సుబాన్ తెలిపారు, ఈ సంధర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా శ్రీశైలంలో భూములు కోల్పోయిన భూనిర్వాసితులకు జీవోనెం 98 ప్రకారం ఆదుకుంటామని ప్రతి ఒక్కరికి ఉద్యోగ భద్రత కల్పిస్తామని చెప్పిన ప్రభుత్వాలు ఏళ్ళు గడుస్తున్నా న్యాయం జరగడం లేదని ప్రశ్నిస్తే అరెస్టులు అక్రమాకేసులు బనాయించడం దారుణమన్నారు, దలిత నాయకులపై పెడుతున్న అక్రమ కేసులకు వ్యతిరేఖంగా భూనిర్వాసితులకు అండగా నిలబడిన జనసేనపార్టీ నాయకులను సైతం అరెస్టులు చేసి వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సంకెళ్లతో సమాధానం ఇస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు, భూనిర్వాసితులు దాదాపు 674 మంది బాధితులు ఎన్నో ఏళ్లుగా కార్యాలయాల చుట్టూ తిరిగితే కేవలం 12 మందికి మాత్రమే జలమండలిలో ఉద్యోగాలు కల్పించి చేతులు దులుపుకోవడం భావ్యం కాదన్నారు, భూనిర్వాసితులకు ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు,

# కోడి పందాలకు సై



**ఏలూరు, జనవరి 13, (ప్రజా పాలన) :** తెలుగు లోగిళ్లలో సంక్రాంతి పండుగ అంటేనే ఒక సంబరం... ఆ సంబరంలో కోడి పందేలు వెరీ వెరీ స్పెషల్. ఇప్పటికే పందెం బరుల్లో కత్తులు దూసేందుకు పందెం కోళ్లు నువ్వా నేనా అంటూ పోటికి సిద్ధమయ్యాయి. ఉదయాన్నే రన్నింగ్, స్విమ్మింగ్ చేసి పసందైన విందుతో సంక్రాంతి సమరానికి సై అంటున్నాయి. కోర్టు తీర్పు, పోలీసుల హెచ్చరికలు ఎన్ని ఉన్న లెక్కచెయ్యడంలేదు పందెం నిర్వహకులు. సంక్రాంతి సమీపిస్తుండడంతో పందెం బరులను సిద్ధం చేసే పనిలో నిర్వహకులు బిజిగా ఉంటే... కోట్ల రూపాయలు పందెలు వేసే కోడి పుంజులకు శిక్షణ ఇస్తూ ఇంకా బిజీగా మారిపోయారు పెంపకందారులు. ఆ విషయాలేంటో చూసేద్దాం... పందెం కోడి.. సంక్రాంతి వచ్చిందంటే చాలు.. ఉభయ గోదావరి జిల్లాల్లో అందరి నోటా వినబడే పేరు అనడంలో సందేహం లేదు. నిజం చెప్పాలంటే కోడి పందేల చరిత్ర ఈనాటి కాదు. అనాదికాలం నుండి శాస్త్రాల్లో కూడా దీని ప్రస్తావన ఉంది. సంక్రాంతి వేళ కోడికి కత్తి కడితే కనక వర్షమే అనే సామెత పాతదైనా.. అందులో సత్యం ఎంత ఉందనే విషయం మాత్రం అనుమానమే. ఎందుకంటే వినోదం కోసం నిర్వహించే కోడి పందేలు వేరు.. డబ్బు కోసం ఆడే కోడి పందేలు వేరు. మొదటి దాని వలన ఎలాంటి నష్టమూ లేదు. కానీ రెండవ దాని వల్లే కాపురాలు కూలిపోయే పరిస్థితులు తలెత్తవచ్చు. నేడు కోడిపందేల పేరుతో బెట్టింగ్ అనేది సాధారణమైపోయింది. అయినా కోడిపందేలు ఒక సంప్రదాయానికి చిహ్నం. సంప్రదాయం పేరుతో సాగే కోడిపందేలలో డబ్బే పరమావధిగా మారింది. తరతరాలుగా వస్తున్న పందేలలో పాటించే నీతికి ఎప్పుడో తిలోదకాలిచ్చారు. కాలికి కట్టిన కత్తితో ప్రత్యర్థి పుంజును చిత్తు చేయగలిగిన పుంజునే విజయం వరించడం న్యాయం. అయితే, ఇప్పుడు త్వరగా పందేలు పూర్తిచేసేందుకు, అడ్డదారుల్లో గెలిచేందుకు కత్తులకు విషరసాయనాలు పూసేందుకు కొందరు పూనుకుంటున్నారు. అలాగే బరిలో దిగే కోళ్లకు స్టెరాయిడ్స్, పెయిన్‌కిల్లర్లు ఇష్టానుసారం వినియోగిస్తున్నారు. పందెంలో రెండు అంశాలు కీలక పాత్ర పోషిస్తాయి. ఒకటి కోడి జాతి. రెండు దానికి ఇచ్చే శిక్షణ. తెలుగు రాష్ట్రాల్లో కాకి, సేతువ, నెమలి, కౌజు, డేగ, పర్ల వంటి రకాలకు ఆదరణ ఎక్కువ. ఈ కోళ్లన్నీ దాదాపు అసీల్ జాతికి చెందినవి. రెక్కల రంగు, ఇతర శారీరక లక్షణాల ఆధారంగా వీటిని వర్గీకరిస్తారు. అయితే పచ్చకాక, కాకినెమలి జాతి కోడిపుంజులకు ధరలు ఎక్కువ. విజయం సాధించడంలో అవి దూకుడుగా వ్యవహరిస్తాయని భావిస్తారు. జాతి బట్టే కోడి పుంజుల ధరలు ఉంటాయి.తెలుగు రాష్ట్రాల్లో కోడి పందేలకి బాగా ప్రసిద్ధి చెందింది తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు. దాదాపుగా జిల్లాలో 50వేలకు పైగా కోళ్లు పందేనికి సిద్ధమవుతున్నాయి. ముఖ్యంగా పాలకొల్లు, ఆచంట, నరసాపురం, భీమవరం, ఉండి, దెందులూరు, ద్వారకాతిరుమల, వెంప, ముమ్మిడివరం, కాకినాడ రూరల్, ఐ.పోలవరం, మొగల్తూరు, తణుకు, తాడేపల్లిగూడెం, జంగారెడ్డిగూడెం లాంటి ప్రాంతాల్లో ప్రధానమైన పందెం కోళ్ల తయారీ కేంద్రాలు న్నాయి. పండగ సీజన్ వచ్చిందంటే ఆ కోళ్లకు ప్రత్యేక ట్రీట్ మెంట్ ఇస్తారు. ఇంట్లో వాళ్లల సొంత మనుషుల్లా వాటిని సాకుతారు. జీడి పప్పు, బాదం పిస్తా లాంటి బలవర్ధకమైన ఆహారాన్ని అందించి వాటిని పందేనికి సిద్ధం చేస్తారు. ఉదయం ఆరు గంటల నుండి ఈ పందెం కోళ్లకు ట్రైనింగ్ మొదలు పెడతారు... ముఖ్యంగా మంచు ఎక్కువుగా ఉంటే ఈ పందెం కోళ్లను గూటిలో నుండి బయటకు రానివ్వరు... ఎనిమిది గంటల లోపు వాకింగ్ చేయించి ఈత కొట్టిస్తారు... అలా ఈత కొట్టిన కోళ్లను కొంత సేపు ఎండలో కడతారు...ఈత కొట్టించడం వల్ల పందెం కోళ్లలో ఆయాసం రాకుండా ఉంటుంది... దాదాపుగా ఒంటిగంట సమయం దాటినా తర్వాత వేడి నీళ్లతోనూ, వేడి చేసిన ఆయిల్ తోనూ కోడికి మర్దనా చేస్తారు... అలా చేయడం వల్ల పందెం కోళ్లలో చలాకీతనం రావడంతో పాటు ఆరోగ్య సమస్యలు ఉన్నా కూడా పోయే అవకాశం ఉంటుంది..... సాయంత్ర అయిదు నుండి ఆరు గంటల మధ్య ఈ కోళ్లను గూటిలోకి పంపించేస్తారు. పందెంకోళ్ల చూడటానికే ప్రత్యేకంగా కనిపిస్తాయి. మిగిలిన కోళ్లతో వీటిని కలవనీయరు. పందెం కోళ్ల పెంపకం తపస్సులా చేస్తారు. కన్నబిడ్డల కన్నా ప్రేమగా పుంజులను పెంచే వాళ్లూ ఉన్నారు. సాధారణ కోడిపుంజులకన్నా పందెం పుంజులు ఎత్తుగా, దృఢంగా ఉంటాయి. రంగురంగుల ఈకలతో ఆకర్షణీయంగా కనిపిస్తాయి. ప్రతి కోడికి బాదం పిక్కలను పెడతారు... దీనితో పాటు ఉడకబెట్టిన గుడ్లను ఆహారంగా అందిస్తారు... , వేట మాంసం కీమా పెడతారు... కీమాతో పాటు జీడిపప్పును కూడా అందిస్తారు. ఇక మరికొంతమంది పందెం రాయుళు కోళ్లకు మద్యాన్ని కూడా పట్టించి పందేం సమయానికి బలంగా తయారు చేస్తారు. పందెం కోళ్లకు ఇచ్చే ఆహారం కూడా ప్రత్యేకమైనదే. వీటికి సోళ్లు, సజ్జలు, మటన్ కైమా, పచ్చసొన తీసివేసిన కోడిగుడ్లు, రెవిటాల్ టాబ్లేట్లు, 18 రకాల దినుసుల లేహ్యం తినిపిస్తారు. ఒకేచోట నిలబెట్టడం వలన కాళ్లల్లో శక్తి దెబ్బతింటుందని నెట్ కట్టి పుంజును అటూ.. ఇటూ తిప్పుతారు. ఒక విధంగా పుంజుకు వాకింగ్ చేయిస్తారు. కొవ్వు పట్టకుండా వేడి నీళ్లల్లో వేప, జామ, వెదురు ఆకులు, పసుపులను కలిపి మరగపెట్టి బాలింతకు నీళ్లు పోసినట్లు తడిసిన గుడ్డ కొడి చుట్టూ తిప్పి గోరువెచ్చటి నీళ్లతో స్నానం చేయిస్తారు. పుంజు కొద్దిగా నీరసించినట్లు కనిపించినా.. మెడను కదపలేక మేతను తినలేకపోయినా..తక్షణమే వైద్యం చేయిస్తారు. శుభ్రమైన నీటిని మట్టి పాత్రలోనే అందిస్తారు. ఒక్కో కోడికి 5వేల నుండి 25 వేల వరకు ఖర్చు అవుతుంది.. కోడి రంగును బట్టి, జాతిని బట్టి ఒక్కో పందెం కోడి ధర 10వేల నుండి లక్ష రూపాయల వరకు పలుకుతుంది... ఇంత ధర ఉన్న కోళ్లను పది లక్షల నుండి కోటి రూపాయల వరకు పందాలు వేయడానికి తీసుకువెళ్తారు. పందేనికి వెళ్లే కోళ్లకు కూడా ఒక శాస్త్రం ఉంది అంటే నమ్ముతారా.... కానీ పందెం రాయుళ్లు మాత్రం ఆ శాస్త్రాన్ని చూసుకుని మంచి ముహూర్తం పెట్టించుకుంటే కానీ పందేనికి వెళ్లరు. శతాబ్దాల కాలం నుండి గోదావరి వాసులు తమ పౌరుషానికి ప్రతీకగా సంక్రాంతి రోజుల్లో కుక్కుట శాస్త్రాన్ని అనుసరిస్తూ కోడి పందాలను నిర్వహిస్తున్నారు. కోడికి ఎప్పుడు కత్తి కట్టాలి? ఏ రోజు పందేనికి మంచి ముహూర్తం? అవతలి వ్యక్తి పేరు బట్టి పందేనికి ఏ దిక్కున నిలబడాలి? ఆ రోజు ఉన్న నక్షత్రం ఏంటి? ఏ వైపు కోడిని పందేనికి నిలబెట్టాలి? ఇలాంటివన్నీ కూడా కుక్కుట శాస్త్రం లో చూసి అప్పుడు పందేనికి దిగుతారు పందెం రాయుళ్ళు. అంతే కాదండోయ్ పందెంలోకి దిగడానికి ముహూర్తం చూసుకుంటారు ఒకవేళ ముహూర్తం దాటితే పందెం నుంచి వెనక్కి వచ్చేస్తారు. ఏంటి కోడి పందేలకి ఇంత చూస్తారా అనుకుంటున్నారా.... కేవలం సంక్రాంతి మూడు రోజుల్లోనే వందల కోట్లు చేతులు మారతాయి. మరి అన్ని కోట్ల మీద పందేలు కడుతుంటే ఆ మాత్రం జాగ్రత్త పడరా. కోళ్ళల్లో రకాలను బట్టి పందేలు కాస్తారు. ముందుగ అందరూ తమ తమ కోళ్ళను తీసుకుని ఊరి పొలిమేరల్లో సిద్దం చేసిన బరులు దగ్గరకి వస్తారు. బరి నిర్వహించే వాళ్ళకి కొంత అద్దె చెల్లించుకోవాలి. ముందుగ రెండు కోళ్ళను కత్తి కట్టకుండా ఒకదాని మీద ఇంకో్కదాన్ని రెచ్చగొడతారు. ఆ తరువాత పందెం ఎంత ఏంటి అనేది మాట్లాడుకుని అప్పుడు కత్తి కట్టి బరిలోకి దింపుతారు. ఒక్కోసారి కోళ్ళు 30 నిముషాలు పోరాడతాయి. ఒక వైపు రక్తం కారుతున్న లెక్క చెయ్యకుండా పోరాడతాయి. మధ్యలో కోడిని వెనక్కి తీసి నోట్లో నీళ్ళు పుక్కిలించి మసాజ్ చేసి మళ్ళి ఉసిగోల్పుతారు. అలా చచ్చేదాకా పోరాడి చివరకి ఎవరో ఒక ప్లేటులో ముక్క అవుతుంది.పందెంలో ఓడిపోయిన కోడిని అవతలి పోటిదారుకి ఇచ్చేయ్యల్సిందే. బ్రతికున్నప్పుడే కాదు చచ్చిపోయిన కోడికి మంచి గిరాకి ఉంటుంది. ఇలా చచ్చిపోయిన కోడిని అక్కడి ప్రాంత వాసులు కోస అని పిలుచుకుంటారు. ఇది మాములు కోడి మాంసం కన్నా రుచిగా ఉంటుంది అందుకే ఈ కోస రేట్ ఎక్కువ. ఇక చనిపోయిన కోడిని అక్కడే మాంసంగా అమ్ముతారు. దీనిని కొనేందుకు ఎంత రేట్ అయిన వెనుకాడకుండా కొంటారు మాంసప్రియులు. సంక్రాంతి సందర్భంగా కోడి పందేలు నిర్వహించొద్దని కోర్టు స్పష్టం చేసినా, పోలీసులు అనుమతులు లేవని హెచ్చరించినా బరులు సిద్ధం చేసారు. రాజకీయ నాయకుల అండదండలతో పందేలకి సిద్ధమయ్యారు. కోట్లాది రూపాయలు చేతులు మారతాయని... కోళ్లకు గాయలవుతాయని కోడి పందేలని నిషేధించాలని పలువురు కోరుతున్నారు. సంక్రాంతికి కోడి పందేలను నిర్వహించొద్దని హైకోర్టు స్పష్టం చేసింది. కోడిపందేలు జరక్కుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఏపీ ప్రభుత్వాన్ని ఆదేశించింది. హైకోర్టు ఆదేశాలతో పోలీసులు మొదట చర్యలు తీసుకున్నారు. కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాల్లో ఉన్న పందెం కోళ్లను సీజ్ చేశారు. కోడిపందేలు నిర్వహిస్తారని అనుమానం ఉన్న కొందరిని ముందస్తుగా బైండోవర్ చేశారు. కోడి పందేల నిషేధంపై కోర్టు తీర్పును గోదావరి సాంప్రదాయ పరిరక్షణ సమితి నాయకులు సుప్రీం కోర్టులో సవాల్ చేసారు. కోడిపందెలకు సుప్రీంకోర్టు షరతులతో కూడిన అనుమతి ఇచ్చింది. కోళ్ల కాళ్లకు కత్తులు కట్టరాదని స్పష్టం చేసింది. అలాగే కోళ్ల పందెంలో జూదం, డబ్బులు పెట్టడం లాంటివన్నీ కుదరదని తేల్చి చెప్పింది. అంతేకాదు, కోళ్లను హింసించే ఎలాంటి చర్యలనూ ఉపేక్షించేది లేదని సుప్రీంకోర్టు ఆదేశించింది. సుప్రీంకోర్టు ఆదేశాలు విస్పష్టంగా ఉన్నా.. అవి ఎక్కడా అమలు అవుతున్నట్లు కనిపించడం లేదు. సంక్రాంతి సందర్భంగా ఏపీలోని కోస్తా ప్రాంతంలో యథేచ్ఛగా కోడిపందెలు జరుగుతున్నాయి. కోడి కాళ్లకు కత్తు కట్టి, డబ్బులు పెట్టి పందెం కాస్తున్నారు. మొదట్లో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి తనిఖీలతో హడావుడి చేసిన పోలీసులు ఇప్పుడు కోళ్లపందెల బరుల దరిదాపుల్లో కూడా కనిపించడం లేదు. కోర్టు తీర్పు పాటిస్తామంటూనే.. సంప్రదాయాన్ని ఎలా వదులుకుంటామని ప్రశ్నిస్తున్నారు. కోడిపందేలు తరతరాలుగా వస్తున్న సంప్రదాయం అని, దాన్ని ఎలాగైనా కొనసాగిస్తామని చెబుతున్నారు. ప్రస్తుతం కోడి పందాలు నిర్వహిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు చెప్తుండటంతో కోళ్లను పెంచే వాళ్ళు కూడా భయపడుతున్నారు... పోలీసులు కూడా పందెం నిర్వాహకులపైనే కాకుండా కోళ్లను అమ్మే వారిపైనా, కత్తులు అమ్ముతున్న, కత్తులు కడుతున్న వాళ్లపైన బైండవర్ కేసులు పెడతామని హెచ్చరించడంతో కొంత కోళ్లను అమ్మడానికి భయపడుతున్నారు. ఒక పక్క పోలీసులు పహారా కాస్తున్నా, పందేలు నిర్వహించొద్దని కోర్టు ఆంక్షలు పెట్టిన పందెం రాయుళ్లు మాత్రం సై అంటున్నారు. ఏడాదికి మూడురోజులు సరదాగా చేసుకునే పందేలను నిషేధించడం భావ్యం కాదని, ఎవరెన్ని ఆంక్షలు పెట్టినా పందేలు నిర్వహించి తీరాతామని స్పష్టం చేస్తున్నారు.

# కకావికలం అయిపోయిన మాజీ మంత్రులు

**విజయవాడ, జనవరి 13, (ప్రజా పాలన) :** మాజీ సిఎం చంద్రబాబు నాటి క్యాబినెట్ లో మంత్రులుగా చేసిన నేతలు ఎక్కడా..అప్పుడు అంత తామే అన్న నేతలు ఇప్పుడు జెండా పట్టుకోడానికే ఇష్ట పడడం లేదా?అయితే మాజీ మంత్రుల అరెస్టులు లేకపోతే జంపింగ్ లు అనే పరిస్థితి వచ్చేసింది. మరికొందరు ఇప్పటికే కాడి వదిలేసి సైలెంట్ అయిపోయారు. కొందరు పార్టీలో ఉన్నారో లేరో తెలియని పరిస్థితి.. ఇప్పుడు దీనిపైనే టీడీపీలో ఆసక్తికర చర్చ నడుస్తుంది. చంద్రబాబు గత హయాంలో మూడు దఫాలుగా కలిపి దాదాపు 35మందికి పైగా మంత్రులుగా పని చేశారు. ప్రభుత్వం ఏర్పడిన తరువాత 2017లో ఒక సారి 2018లో ఒక సారి చంద్రబాబు తన క్యాబినెట్ ను విస్తరించారు. మొదటి సారి చేసిన పునర్ వ్యవస్థీ కరణలో నలుగురిని తప్పించిన బాబు 10మందికి అవకాశం కల్పించారు. ఇక 2018లో కిడారి శ్రావణ్ కుమార్, ఫరూక్ లను క్యాబినెట్ లోకి తీసుకున్నారు. ఇలా 2014 నుంచి 2019 వరకు చాలా మంది అమాత్యులుగా అవకాశం దక్కించుకున్నారు. అయితే ఇప్పుడు నాటి క్యాబినెట్లో మూడో వంతు నేతలు కూడా పార్టీ లో కనిపించడం లేదు. స్వరం వినిపించడం లేదు. ఎన్నికల్లో ఓటమి తరువాత క్యాబినెట్లో ఉన్న మంత్రులు పార్టీకి దూరం కావడమో, కేసుల్లో ఇరుక్కోవడమో జరుగుతుంది. బాబుతో పాటు క్యాబినెట్ లో ఉన్న మంత్రులు రావెల కిషోర్‌బాబు, ఆదినారాయణ రెడ్డి బిజెపిలో చేరారు. నిన్న మొన్నటి వరకు టిడిపిలో ఉన్న మాజీ మంత్రి శిద్దా రాఘవరావు కూడా పార్టీ మారారు. ఆయన వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. మంత్రులుగా చేసిన ఈ ముగ్గురు క్రమంగా పార్టీకి గుడ్ బై చెప్పారు. ఇక కొందరు కేసుల్లో ఇరుక్కుని ఏకంగా జైలుకు వెళ్లారు.నాడు మంత్రులుగా ఉన్న బొజ్జల, కెయిూ కృష్ణ మూర్తి ఇప్పుడు రాజకీయంగా సైలెంట్ అయ్యారు. వయస్సు రీత్యా వారు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. వారసులకు పార్టీ బాధ్యతలు అప్పగించారు. ఇదంతా ఇలా ఉంటే మంత్రులు క్రిమినల్, అవినీతి కేసుల్లో అరెస్టులు కావడం మరో సంచలనం. క్యాబినెట్లో 5 ఏళ్లు పని చేసిన అచ్చెంనాయుడు ఇఎస్ఐ స్కాంలో అరెస్టు అయ్యారు. తరువాత హత్య కేసులో అనూహ్యంగా కొల్లు రవీంద్ర కూడా జైలుకు వెళ్లారు. ఈ రెండు ఘటనలు నెల రోజుల వ్యవధిలోనే జరిగాయి. ఇక పోతే ఇప్పుడు భూ వివాదం, కిడ్నాప్ కేసులో అఖిల ప్రియ కూడా అరెస్టు అయ్యారు. ఏకంగా పొరుగు రాష్ట్రంలో క్రిమినల్ కేసులో చిక్కుకున్న మాజీ మహిళా మంత్రి జైలుకు వెళ్లాల్సి వచ్చింది.మరోవైపు నాడు పదవుల ఎంజాయ్ చేసిన చాలా మంది అసలు పార్టీలో ఉన్నారా లేరా అనేది కూడా తెలియని పరిస్థితి. వీరిలో ప్రథమ వరుసలో ఉంటారు గంటా శ్రీనివాసరావు. ఐదేళ్లు మంత్రిగా ఉన్న గంటా నియోజవకర్గం మారి మళ్లీ ఎమ్మెల్యే అయ్యారు. అయితే పార్టీ కార్యక్రమాలకు మాత్రం దూరంగా ఉంటున్నారు. ఇక పరిటాల సునీత, కిమిడి మృణాళిని వంటి వారు తమ వారసులకు రాజకీయం అప్పగించారు. పల్లె రఘునాధ రెడ్డి, నారాయణ వంటి వారు పార్టీలోనే ఉన్నా రాజకీయంగా ఉన్న ఇబ్బందుల కారణంగా పెద్దగా యాక్టివ్ గా లేరు. ఏ చట్ట సభలో మంత్రి కాకుండా 6 నెలల పాటు మంత్రిగా పని చేసిన కిడారి శ్రావణ్ కుమార్ రాజకీయంగా ఎక్కడా యాక్టివ్ గా కనిపించడం లేదు. నాటి క్యాబినెట్ లో మూడింట రెండు వంతుల మంది కేసుల్లో ఇరుక్కోవడ మో?. పార్టీకి దూరం కావడమో జరిగింది. పార్టీ కష్టాల్లో ఉన్న సమయంలో సీనియర్ నేతలు అయ్యన్న పాత్రుడు, చినరాజప్ప, దేవినేని ఉమా, నక్కా ఆనంద్ బాబు వంటి వారు మాత్రం పార్టీ కి గట్టిగా నిలబడ్డారు. సీనియర్లుగా ఉన్న వీరు పార్టీ కోసం ఇప్పటికి రోజూ రోడ్డెక్కుతున్నారు. పార్టీ ఏ కార్యక్రమం ఇచ్చినా తమ వంతు పాత్ర పోషిస్తున్నారు. అయితే నాడు క్యాబినెట్ లో ఉండి నేడు పార్టీ లో కీలకంగా ఉన్న వారి సంఖ్య చాలా చాలా తక్కవ అనే చెప్పాలి. ఈ లెక్కలోకే వస్తారు మాజీ మంత్రి ప్రత్తి పాటి పుల్లారావు. ఆయన నియోజకవర్గానికే పరిమితం అయ్యారనే అభిప్రాయం ఉంది. అందులో కూడా గిరిగీసుకుని వ్యవహరిస్తున్నారన్నది జిల్లా లో ఉన్న చర్చ.ఏది ఏమైనా చంద్రబాబు క్యాబినెట్ లో మంత్రులుగా వెలిగిన నాటి నేతలు?..ఇప్పుడు ఎక్కడ ఉన్నారో అనేది వెతుక్కోవాల్సిన దుస్థితి పార్టీలో కనిపిస్తుంది. చంద్రబాబు అలాంటి వారికే పదవులు ఇచ్చారా?..పదువులు వచ్చిన వారు అలా అయ్యారా అన్నదాని పై ఇప్పుడు పార్టీలో చర్చ నడుస్తుంది.

# ఏపీలో కమలం రథయాత్ర

**విజయవాడ, జనవరి 13, (ప్రజాపాలన) :** ఏపీలో టెంపుల్ పాలిటిక్స్ హీట్ మరింత పెంచుతుంది బీజేపీ. దేవాలయాలపై దాడులు, మత మార్పిడుల అంశం గళం ఎత్తేందుకు రథ యాత్రకు సిద్దం అవుతుంది కాషాయదళం. రామతీర్థం నుంచి కపిల తీర్థం వరకు రామ రథ యాత్ర పేరుతో పర్యటనకు ప్లాన్ చేస్తున్నారు కమలనాథులు.జాతీయ నేతలను ఏపీకి రప్పించి పార్టీకి ఊపు తెచ్చే ప్లాన్ సిద్దం చేశారట..ఈ నెల చివరి వారంలో లేదా..వచ్చే నెల మొదటి వారంలో యాత్ర చేపట్టే అవకాశం కనిపిస్తుంది.ఎపి బిజెపి రథ యాత్రకు సిద్దం అవుతుంది. హిందూ మత పరిరక్షణ స్లోగన్ తో రథ యాత్రకు బిజెపి సిద్దం అవుతుంది. కొద్ది రోజుల క్రితం విగ్రహ ధ్వంసంతో తీవ్ర నిరసనలకు కేంద్రం అయిన రామతీర్థం నుంచి ఈ యాత్ర ప్రారంభం కానుంది. విజయనగరం జిల్లాలోని రామతీర్థం నుంచి చిత్తూరు జిల్లాలోని కపిల తీర్థం వరకు యాత్ర జరగనుంది. ఈ నెల చివరి వారంలో లేదా వచ్చే నెల మొదటి వారంలో యాత్రకు ప్రణాళికలు సిద్దం చేస్తున్నారు. రామ రథయాత్ర పేరుతో వారం నుంచి రెండు వారాల పాటు ఈ యాత్ర ఉండే అవకాశం కనిపిస్తుంది. రాష్ట్రంలో దాడులు జరిగిన దేవాలయాలను సందర్శిస్తూ యాత్ర నిర్వహించేందుకు పార్టీ సిద్దం అవుతుంది.రాష్ట్రంలో రథ యాత్ర పేరుతో విస్తృతంగా పర్యటించాలన్నది బిజెపి ఆలోచన. దేవాలయాల్లో వరుస దాడులు అజెండాగా యాత్ర సాగనుంది. దాడుల విషయంలో ప్రభుత్వ ఉదాసీనతపై యాత్ర ద్వారా నిరసనలు చేపట్టనుంది. రాష్ట్రంలో మత మార్పిడులపై బిజెపి తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తుంది. రథ యాత్ర ద్వారా ఈ అంశాలపై ప్రజల్లో చర్చ తీసుకు వచ్చే ప్రయత్నం చేయనుంది బిజెపి. రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు నేతృత్వంలో జరిగే ఈ యాత్ర లో జాతీయ నేతలను కూడా భాగస్వాములను చెయ్యాలన్నది బిజెపి రాష్ట్ర నేతల ఆలోచన. ఈ నెల 17న వైజాగ్ లో బిజెపి కోర్ కమిటీ బేటీ జరగనుంది. ఈ భేటీలో రథ యాత్ర రూట్ మ్యాప్ తో సహా ఇతర అంశాలను చర్చించనున్నారు.ఏపీలో ఇప్పుడున్న పరిస్థితుల ను తనకు అనుకూలంగా మలుచుకునే ప్రయత్నం మొదలు పెట్టింది బిజెపి. దేవాలయాల్లో దాడుల విషయంలో సోము నేతృత్వంలో పార్టీ గట్టిగానే పోరాడుతుంది. అంతర్వేధి విషయంలో బిజెపి శ్రేణుల పోరాటం ప్రభుత్వంపై ఒత్తిడి తేగలిగింది. అయితే ఆ తరువాత కూడా వరుస ఘటనలు జరుగుతుండడంతో ఈ అంశాలను ప్రధాన అంజెండాగా చెయ్యాలని బిజెపి భావిస్తోంది. రానున్న తిరుపతి ఉప ఎన్నికల విషయంలో హిందూ మత అంశం ప్రధాన ప్రచార అస్త్రంగా మార్చేందుకు బిజెపి వ్యూహ రచన మొదలు పెట్టింది. ఇప్పటికే తిరుపతి ఉప ఎన్నికలకు మంచి అంజెడా కోసం బిజెపి విశ్వ ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పుడు రాష్ట్రంలో ఉన్న పరిణామాల నేపథ్యంలో రథ యాత్ర ద్వారా ఆ పరిణామాలను రాజకీయంగా తనకు అనుకూలంగా మార్చుకునే ప్రయత్నం మొదలు పెట్టింది భారతీయ జనతా పార్టీ.మొత్తంగా చూసుకుంటే బిజెపి చరిత్రలో అత్యంత పేరున్న రథ యాత్ర పేరుతోనే ఇప్పుడు రాష్ట్ర నేతలు టూర్ ప్లాన్ చేస్తున్నారు. దీన్ని ఎంత సక్సెస్ గా ముందుకు తీసుకు వెళతారో చూడాలి.

# ముందుకు సాగని రహదారుల పనులు

**విజయనగరం, జనవరి 13, (ప్రజాపాలన) :** ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలు కావడంలో అధికారులు కీలకపాత్ర పోషించాలి. వారు పారదర్శకంగా పనిచేస్తేనే ప్రభుత్వానికి పాలకులకు గుర్తింపు వస్తుంది.

అటువంటి అధికారులు కాసులకు కక్కుర్తి పడితే ప్రభుత్వ పథకాలు మరుగునపడి ప్రభుత్వా నికి చెడ్డ పేరు వస్తుంది. దీంతో ప్రజాప్రతినిధులు అసహనానికి లోనై రోడ్డున పడుతున్నారు. విజయనగరంలో జరుగుతున్న తంతుపై ఓ లుక్కేయండి.పల్లెలే దేశానికి పట్టుకొమ్మలు. పల్లెలు అభివృద్ధి చెందితే దేశాభివృద్ధి చెందుతుందని ప్రభుత్వాల ఆలోచన. ఆలోచనలను ఆచరణలో పెట్టి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు విడుదల చేస్తున్నారు. గ్రామాల్లో విద్య, వైద్యం, రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులను విడుదల చేస్తుంది. నిధులు సక్రమంగా వినియోగించేలా అధికారులు చర్యలు తీసుకొని పర్యవేక్షణ చేయాలి.

పార్టీలకు అతీతంగా పక్షపాత దొరనిలేకుండా ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువయ్యేలా అధికారులు కీలకపాత్ర పోషించాలి. అటువంటి అధికారులు పక్షపాత ధోరణిని అవలంబిస్తూ తమ అధికారిని అడ్డం పెట్టుకొని అక్రమాలకు పాల్పడడంతో అభివృద్ధి పనులకు అట్టకం కలుగుతుందని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.గ్రామీణ ప్రాంతాలలో ఎన్ ఆర్ జీఎస్ నిధులతో సిమెంట్ రోడ్లు, సిమెంట్ కాలువుల నిర్మాణాలను స్థానికంగా ఉన్న ప్రజాప్రతినిధులు నిర్మాణాలను చేపట్టారు.

ఆ నిర్మాణ పనులు కాంట్రాక్టర్లకు ఇస్తే పనుల్లో జాప్యం జరుగుతుందన్న ఆలోచనతో 2 డివిజన్లలో పనులు చేపట్టారు. అభివృద్ధి పనులు సక్రమంగా జరిగాయా లేదా.. నాణ్యతా ప్రమాణాలు పాటించారా లేదా... పరిశీలించిన తర్వాత బిల్లుల చెల్లించాల్సి ఉంటుంది. అయితే అసలు కథ ఇక్కడే మొదలైంది. చేసిన పనులకు సంబంధించి అధికారులు పెట్టారని.. పలుమార్లు అడిగినా గొడవకు సైతం దిగడంతో జెడ్పీ మిటింగ్‌లో మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. నిబంధనల మేరకు ఇవ్వాల్సిన 10 శాతం నిధులను ఇవ్వకపోగా.. గొడవకు దిగడంసరికాదని ఫిర్యాదు చేశారు.

దీంతో అధికారులకు, ప్రజాప్రతినిధుల మధ్య మాటలతూటాలు పేలాయి. గ్రామాభివృద్ధికి ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధులను ఇవ్వకపోవడంతో అప్పులు చేసి అభివృద్ధి పనులు చేస్తున్నామని చెబుతున్నారు. ఇంత చేసినా బిల్లులైనా చెల్లించకుండా కాలయాపన చేస్తూ అభివృద్ధిని అడ్డుకుంటున్నారని అధికారుల తీరుపై మండి పడుతున్నారు. అధికారులకు చేతులు తడిపితే ఎటువంటి అవాంతరాలు లేకుండా బిల్లులు చేస్తున్నారని విమర్శింస్తున్నారు. అధికారులు తీరు మార్చుకోకపోతే పంచాయతియూలో అభివృద్ధి పనులు చేయలేమని మంత్రులకు తెలియ చేసారు. బిల్లుల చెల్లింపుల్లో మార్గదర్శకంగా పనిచేయకపోతే ఆందోళన చేసేందుకు సిద్ధపడుతున్నారు.

## రొయ్యలు తింటున్నారా?



రొయ్యల్లోని సెలీనియమ్ క్యాన్సర్ కారకాలను అడ్డుకుంటుంది. ఒమెగా 3 ఫ్యాటీ ఆసిడ్స్ గుండె రక్త నాళాల్లో పూడికలు రానివ్వదు. రక్తసరఫరాకు అడ్డుపడే కొవ్వును తొలగిస్తుంది. దీంతో రక్తసరఫరా సాఫీగా సాగుతుంది. పళ్లు, ఎముకలు బలవర్ధకంగా ఉండేందుకు కాల్షియం అవసరం. రొయ్యల ద్వారా ఆ శక్తి లభిస్తుంది. చర్మకాంతికి తోడ్పడే 'విటమిన్ ఇ', విటమిన్ బి 12 లభిస్తాయి. శరీరనిర్మాణ కణాల అభివృద్ధికి ఉపకరించే సత్తువ కూడా రొయ్యలతో వస్తుంది. రొయ్యల్లో తక్కువ క్యాలరీలు ఉండటం వల్ల బరువు నియంత్రణలో ఉంటుంది. ఒక పెద్ద రొయ్యతో రెండు గ్రాముల కొవ్వు, ముప్పయి గ్రాముల ప్రొటీన్, 125 మిల్లీగ్రాముల ఖనిజాలు లభిస్తాయి. రొయ్యలు రుచికరంగా ఉంటాయి కదాని.. ఎక్కువ నూనెతో వేయించిన వేపుళ్లను తినకూడదు. తక్కువ నూనె వాడి చేసిన కూరలు, వేపుళ్లను తినొచ్చు. మోతాదుకు మించి తినొద్దు.

## ఇవి తింటే మేలు...



వానా కాలంలో తేమగా ఉండే వాతావరణం వ్యాధి కారక సూక్ష్మజీవుల వృద్ధికి అనుకూలంగా ఉంటుంది. కాబట్టి రోగ నిరోధక శక్తి మెరుగ్గా ఉండాలంటే పోషకభరిత ఆహారం తీసుకోవాలి. ఇందుకోసం..

యాపిల్, మామిడి, దానిమ్మ పళ్లు తినాలి. పుచ్చ, కర్బూజా పళ్లను పూర్తిగా మానేయాలి.

తక్కువ ఉప్పు పదార్థాలే తినాలి. అధిక ఉప్పు వల్ల ఈ కాలంలో రక్తపోటు పెరగటంతోపాటు, శరీరంలో నీరు నిల్వ ఉండిపోయే ప్రమాదం ఉంది.

బ్రౌన్ రైస్, బార్లీ, ఓట్స్ ఈ కాలంలో మెరుగైన ఆహారం.

పుచ్చ, లస్సీ, తర్బూజాలు తింటే ఒంట్లో నీరు చేరుతుంది. కాబట్టి మొక్కజొన్న, శనగలు, బఠాణీలు లాంటి డ్రై ఫుడ్ ఎంచుకోవాలి.

ఫ్రై, కూరలు, సూప్స్‌లో వెల్లుల్లి వాడకం పెంచితే రోగ నిరోధకశక్తి పెరుగుతుంది.


## బర్గర్లు, పిజ్జాలతో మతిమరుపు?



ప్రస్తుతం చాలా మంది తీసుకుంటున్న బర్గర్, పిజ్జా, ఎరువు మాంసం కారణంగా మతిమరుపు వచ్చే అవకాశం ఉందని అమెరికా పరిశోధకులు చెబుతున్నారు. కొన్ని ఎలుకల మీద వీరు ఆరు నెలల పాటు పరిశోధన నిర్వహించారు. వీటికి ప్రతిరోజూ బర్గర్లు, పిజ్జాలతో పాటు ఎర్రమాంసంతో తయారు చేసిన ఆహారాన్ని ఇచ్చారు. ఆరు నెలల తరువాత వీటిని పరిశీలించగా, వీటి బరువులో అనూహ్యమైన మార్పులు రావడంతో పాటు వాటి కదలికలలో, రుచి వాసన కనిపెట్టడం లాంటి విషయాలలో మార్పును గమనించారు. అధిక క్యాలరీలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం వలన ఎలుకల్లో చురుకుదనం నశించిదని వారు చెబుతున్నారు. ప్రస్తుతం చాలా మంది బర్గర్లు, పిజ్జాలు తినడానికే ఇష్టపడుతున్నారనీ, వీటిని తీసుకోవడం వలన ఇప్పటికిప్పుడు వచ్చే ప్రమాదం అధికబరువు ఒక్కటేననీ, అయితే దీర్ఘకాలంలో వీరిలో జ్ఞాపకశక్తి నశించే అవకాశాలు ఎక్కువ అని వారు అంటున్నారు. ఈ విషయం మీద ఇంకా పరిశోధనలు నిర్వహించాల్సి ఉందని వారు చెబుతున్నారు.

# కోడిగుడ్డు అద్భుతమైన ఆహారం

సామాన్యుడికి సైతం అందుబాటులో ఉండే కోడిగుడ్డు అద్భుతమైన ఆహారం. అతి తక్కువ ఖర్చుతో అన్ని రకాల పోషకాల్ని అందించే గుడ్డును రోజువారి ఆహారంలో తీసుకుంటే శరీరానికి మేలు చేసే హెచ్‌డిఎల్ కోలెస్ట్రాల్ పెరిగి, చెడు కోలెస్ట్రాల్ అంతమవుతుంది. వ్యాధి నిరోధక శక్తిని సైతం పెంచుతుంది. కోడిగుడ్డు వల్ల రక్తనాళాల్లో ఎలాంటి సమస్యలు, గుండెజబ్బులు రావని పరిశోధనల్లో రుజువైంది. గుడ్డులో కెరోటినాయిడ్లు, ల్యాటిన్, జెక్సాంతిన్ అనే పోషక పదార్థాలు మెండుగా ఉన్నాయి. గుడ్డులో ఆరుగ్రాముల అత్యధిక ప్రొటీన్ ఉంటుంది. దీనిలోని అమైనో ఆమ్లాలు తొమ్మిది రకాల శరీర అవయవాల పనితీరును మెరుగు పర్చేందుకు ఉపయోగపడతాయి. గుడ్డులో ఉండే 300 మైక్రోగ్రాముల కొలైన్ మెదడు పనితీరుకు, నాడీ వ్యవస్థ బలం పుంజుకోవడానికి ఎంతగానో దోహదపడుతుంది. నిత్యం కోడిగుడ్డు తినడం వల్ల శరీరానికి అవసరమయిన విటమిన్స్, మినరల్స్, కార్బొహైడ్రేట్లు, ఖనిజాలు సమపాళ్లలో అందుతాయి.



కోడుగుడ్డులోని పోషకాలు

ఒక గుడ్డులో ఫోలెట్ ఐదు శాతం, సెలీనియం 22శాతం, ఫాస్ఫరస్ తొమ్మిది శాతం, మిటమిన్ ఎ ఆరు శాతం, విటమిన్ బి2 15శాతం, బి5 ఏడు శాతం, బి12 తొమ్మిది శాతం, ఇంకా విటమిన్ డి, ఈ, కె, కాల్షియం, జింక్ లాంటి ఖనిజాలు లభిస్తాయి.

శక్తివంతమైంది

ఒక కోడిగుడ్డు 1.5గ్రాముల పచ్చసొన 213మిల్లీ గ్రాముల మంచి కొలస్ట్రాల్‌ను అందిస్తుంది. గుడ్డు ద్వారా 75కేలరీల శక్తి లభిస్తుంది. పిల్లలకు నిత్యం గుడ్డు తినిపిస్తే ఎ, బ్యాటిన్, జెక్సాంథిన్ లాంటి యాంటి ఆక్సిడెంట్లు రేచీకటి రాకుండా ఆపడమే కాక వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుంది.

విషానికి విరుగుడు

ఒకగుడ్డు తెల్లసొనను ఒక కప్పు పాలతో కలిపి, రెండు చెంచాల తేనెతో కలిపి తీసుకుంటే శరీరంలోని అన్ని రకాల విషాల విరుగుడుకు పని చేస్తుంది.

సర్వరోగ నివారిణి

కోడిగుడ్డు తెల్లసొనతో పలు రోగాలు నయం అవుతాయి. శారీరక బలహీనతతో ఉన్నవారు, క్షయవ్యాధి గ్రస్తులు, గర్భిణీలు, కాలేయ సంబంధ వ్యాధులతో బాధపడుతున్నవారు గుడ్డులోని తెల్లసొనను ఒక కప్పు పాలతో కలిపి రెండు చెంచాలు తేనె కలిపి తీసుకుంటే టానిక్‌లా పని చేస్తుంది.

దీర్ఘకాల వ్యాధుల నివారణకు..

ఉడికించిన గుడ్డులోని పచ్చసొనకు చెంచా తేనె కలిపి తీసుకుంటే గర్భిణీలకు, రక్తహీనత ఉన్నవారికి ఎంతో మేలు చేకూరుతుంది. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారు త్వరగా కోలుకుంటారు.

నరాల బలహీనతకు...

ప్రతిరోజూ రాత్రివేళ ఉడికించిన గుడ్డులోని పచ్చసొనకు చెంచాడు తేనె, రెండు బాదం పప్పులను కలిపి తీసుకుంటే కొద్దిరోజులకు నరాల బలహీనత తగ్గిపోతుంది. మానసిక అలసట తీరిపోతుంది. నిద్రలేమి నుంచి విముక్తి లభిస్తుంది.

నొప్పులు తగ్గుతాయి...

రెండు చెంచాల తెల్లసొన, ఐదు గ్రాముల సబ్బునురగను కలిపి పేస్టుగా చేసి బెణుకుల నొప్పులపై రాస్తే ఉపశమం లభిస్తుంది.

సౌందర్యానికి...

ముఖం మీద మచ్చలు, మొటిమలు, గాట్లు, గరుకుదనం పోవాలంటే ప్రతిరోజు రాత్రి పడుకునే ముందు ఒక చెంచాడు తెల్లసొన, చెంచాడు మీగడ, రెండు చుక్కల నిమ్మరసం కలిపి ముఖానికి రాసు కోవాలి. తర్వాత మర్ధన చేసి ఉదయం నులివెచ్చని నీళ్లతో కడుక్కోవాలి. ముఖం తేటగా, మృదువుగా మారుతుంది. గుడ్డులోని తెల్లసొనను తలపై సున్నితంగా మర్ధన చేసుకుని, నులివెచ్చని నీటితో తలస్నానం చేస్తే కేశాలు ఆరోగ్యంగా పెరుగుతాయి. రాలడం, చిట్లడం ఆగి నిగనిగలాడతాయి.

# తినండి..! బరువు తగ్గండి!!



ఏ రెండు పదార్థాలూ ఒకేలా ఉండనట్టే ఏ రెండు రకాల క్యాలరీలూ మన శరీరంలో ఒకేలా ఖర్చవవు. అయితే కొన్ని పదార్థాలు మన మెటబాలిజమ్‌ను పెంచే నెగిటివ్ క్యాలరీ ఎఫెక్ట్ కూడా కలిగి ఉంటాయి. అలాంటి పదార్థాలను ఆహారంలో చేర్చుకోగలిగితే బరువును అదుపులో ఉంచుకోవటం పెద్ద కష్టమేమీ కాదు.

పీచు పదార్థాలు: మొక్కల ఉత్పత్తులైన చిక్కుళ్లు, పళ్లు, అపరాలు, కొన్ని రకాల కూరగాయల్లో నీరు, పీచు శాతం ఎక్కువ. ఇవి తిన్నప్పుడు మన శరీరం వీటిలోని పీచును జీర్ణం చేసుకోవటానికి ఎక్కువ శక్తిని ఖర్చు చేస్తుంది. దీంతో మెటబాలిజమ్ పెరుగుతుంది. ఫలితంగా శరీరం బరువు తగ్గుతుంది.

యాపిల్స్: యాపిల్స్‌లో పీచు పదార్థం ఎక్కువ. సైజునిబట్టి ఒక్కో యాపిల్‌లో 2 నుంచి 5 గ్రాముల ఫైబర్ ఉంటుంది. అయితే వీటిని తొక్క తీయకుండా తింటేనే, పూర్తి ఫైబర్‌ని పొందగలం. కాబట్టి రోజులో ఏదో ఓ సమయంలో కనీసం ఒక్క యాపిల్ అయినా తినాలి.

బనానా: పొటాషియంతోపాటు అరటిపళ్లలో ఫైబర్ కూడా ఉంటుంది. ఒక అరటిపండులో 3 గ్రాముల పీచు పదార్థం ఉంటుంది. కాబట్టి బరువును అదుపులో ఉంచుకోవాలనుకునేవారు ఉదయాన్నే ఒక అరటిపండు తినాలి.

మినుములు: ఒక కప్పు మినుముల్లో 30 గ్రాముల పీచు ఉంటుంది. కాబట్టి అల్పాహారంగా మినుములతో కూడిన దోసె, ఇడ్లీలాంటివి తీసుకోవాలి.

బ్రోకోలి: రోజూ ఇతర కూరగాయలతోపాటు తప్పనిసరిగా ఒక కప్పు బ్రోకోలి తీసుకుంటే రోజుకి సరిపడా ఫైబర్ అందుతుంది.

క్యాబేజీ: ఇందులో విటమిన్-సి తోపాటు ఫైబర్ కూడా ఎక్కువే! క్యాబేజీని సూప్, సలాడ్, స్మూదీ... రూపంలో తీసుకోవాలి.

క్యారెట్స్: బీటా కెరోటిన్‌తోపాటు పీచు కూడా క్యారెట్లలో ఎక్కువ. పచ్చిగా కానీ, ఆవిరి మీద ఉడికించి కానీ తింటే దీన్లోని ఫైబర్‌ని పూర్తిగా పొందుతాం.

## అరటి.. పోషకాల నిధి..



ఏడాది పొడవునా లభించే అరటి పండు శరీరానికి అమృత తుల్యమే. పోషకాలకు అది పెట్టని కోట. ఒక్క అరటి పండు దాదాపు 100 కేలరీల శక్తినిస్తుంది. ఇందులోని పోషకాలను గమనిస్తే....

పొటాషియం, క్యాల్షియం, మెగ్నీషియం, పాస్పరస్, మాంగనీసు, వంటి ఖనిజాలతో పాటు ఇనుము, జింక్, ఫోలిక్ ఆమ్లాలు కూడా శరీరానికి అవసరమైన పరిమాణంలో లభిస్తాయి.

అరటి పండు తిన్నప్పుడు అందులోని ట్రిఫ్టోఫన్ అనేది అమినో సెరటోనిన్‌గా మారుతుంది. ఫలితంగా శరీరంలో ఒత్తిడి తగ్గి మనసుకు సాంత్వన లభిస్తుంది.

ఇందులోని ఐరన్ హిమోగ్లోబిన్ స్థాయిని పెంచి రక్తహీనతను నివారిస్తుంది.

పెద్దపేగుకు మేలు చేసే ప్రోబయాటిక్ బ్యాక్టీరియాను విడుదల చేస్తుంది. ఈ బ్యాక్టీరియా ఎంజైములను ఉత్పత్తి చేసి తద్వారా జీర్ణశక్తి చురుగ్గా పనిచేసేందుకు తోడ్పడుతుంది.

అరటి పండులో ఉండే పొటాషియం, చాలా తక్కువ మోతాదులో ఉండే సోడియం అధిక రక్తపోటును నియంత్రిస్తాయి.

ఈ పండులో చెక్కరలే కాకుండా, ప్రొటీన్లు సైతం అధికంగానే ఉంటాయి.

ఒక్క అరటి పండు 3 ఆపిల్స్ లేదా 2 గుడ్లు లేదా అర లీటర్ పాలకు సమానం.

పాలు అరటి పండ్లను రోజూ తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యం మీ చెంతన ఉన్నట్లే.

## పోషకాలు నష్టపోకుండా...



:మనం కూరగాయల్ని రకరకాల పద్ధతుల్లో తింటాం. ఉడకబెడతాం, ఆవిరి మీద ఉడికిస్తాం, వేయిస్తాం, కొన్నిటిని పచ్చిగా తినేస్తాం! అయితే కూరగాయల్లోని పోషకాలు ఒంటికి పూర్తిగా అందాలంటే ఇలా చేయండి..

నిజానికి కూరగాయల్లో పోషకాల నష్టం వాటి తత్వం, వండే పద్ధతుల మీదే ఆధారపడి ఉంటుంది. మొక్క నుంచి కోసిన క్షణం నుంచే కూరగాయల్లో పోషక నష్టం మొదలవుతుంది. ఆ తర్వాత ఆ మొక్క నుంచి పోషకాలు అందే వీలు లేకపోవటంతో కూరగాయలు వాటిలోని పోషకాలనే ఇంధనంగా వాడుకుంటూ ఉంటాయి. దాంతో పోషక నష్టం రోజులు గడిచేకొద్దీ పెరుగుతూ ఉంటుంది. కాబట్టి మొక్క నుంచి కోసిన వెంటనే కూరగాయల్ని వాడుకోవాలి. మార్కెట్‌లో తాజాగా కనిపించే వాటినే ఎంచుకోవాలి.సి విటమిన్‌కు నీటిలో కరిగే గుణం ఉంటుంది. అలాగే ఆక్సిజన్ కలిసిన వాతావరణంలో ఈ విటమిన్ నిలకడగా ఉండలేదు. కాబట్టి విటమిన్ సి ఉండే కూరగాయల్ని ఎక్కువ రోజులు నిల్వ చేస్తే విటమిన్ నష్టం ఎక్కువగా జరుగుతుంది. ఉడికించే పద్ధతుల ద్వారా 15 నుంచి 55 శాతం విటమిన్ సి నష్టమవుతుంది. విటమిన్ సితోపాటు విటమిన్ బి, పాలీఫినాల్స్ అనే ఇతర పోషకాల నష్టం కూడా జరుగుతుంది.అన్ని కూరగాయలూ ఒకే రకమైన తత్వాలను కలిగి ఉండవు. కొన్నిటిని ఉడికిస్తేనే వాటిలోని విటమిన్లు పెరుగుతాయి. ఉదాహరణకు క్యారెట్లను నీటిలో ఉడికించటం వల్ల వాటిలోని కెరోటినాయిడ్లు పెరుగుతాయి. అదే ఆవిరి మీద ఉడికిస్తే విటమిన్ సితోపాటు, కెరోటినాయిడ్లను నష్టపోతాం. అయితే స్టీమ్ చేయటం ద్వారా ఫినోలిక్ యాసిడ్ అనే యాంటి ఆక్సిడెంట్ పెరుగుతుంది.

# ఏ డైట్.. కరెక్ట్?



'డైటింగ్ చేశా! దెబ్బకి సన్నబడ్డా!'..ఇది సౌమ్య మాట! 'ఏం డైటింగో? ఏంటో? బరువు తగ్గినట్టు నాకైతే అనిపించట్లేదు...డైటింగ్ శుద్ధ దండగ!'.... ఇది రమేష్ మాట! 'అదేదో డైటింగ్ అనీ, రోజుల్లోనే బరువు తగ్గొచ్చని అంటే....నేనూ ఫాలో అయ్యా! తగ్గటం తర్వాత సంగతి! నా ఆరోగ్యం పూర్తిగా దెబ్బతింది'.... ఇది రాధ రోదన! వీళ్లందరూ అనుసరించింది ఒకే రకమైన డైట్ ప్లాన్! కానీ ఫలితం ఒక్కొకరికి ఒక్కోలా వచ్చింది. మరి, లోపం దేన్లో ఉంది? డైట్‌లోనా? లేక దాన్ని పాటించిన వ్యక్తుల్లోనా? నిజానికి, లోపం....'అవగాహన'లో ఉంది.సమతులాహారంతో బరువును అదుపులో ఉంచుకోవచ్చు. ఇది అందరికీ తెలిసిన విషయమే! కానీ సమతులాహారం అంటే ఏంటి? ఏయే పోషకాలు, ఏయే మోతాదుల్లో ఉండాలి? ఆ పోషకాలు ఏ పదార్థాల్లో ఉంటాయి? ఏ కొవ్వులు శరీరంలో పేరుకోకుండా ఉంటాయి? ఏ ఆహారంతో ఏళ్ల తరబడి పేరుకుపోయిన కొవ్వును కరిగించొచ్చు? ఈ విషయాల మీద లోతైన అవగాహన మనలో చాలా మందికి ఉండదు. ఇక్కడే ఉంది అసలు చిక్కంతా! పైగా ఒకే సైజు టీ షర్ట్ అందరికీ సరిపోనట్టే, ఒకే రకమైన డైట్ ప్లాన్ అందరికీ సరిపోకపోవచ్చు. ఒకరికి ప్రొటీన్ ఎక్కువ అవసరం ఉండొచ్చు, మరొకరికి కొవ్వులు ఎక్కువ అవసరం కావచ్చు. మరికొందరికి పిండి పదార్థాలు తగుమాత్రంగా అవసరం పడొచ్చు. మరీ ముఖ్యంగా హృద్రోగులు, మూత్రపిండాల సమస్యలు, మధుమేహులకు నిర్దిష్టమైన డైట్ ప్లాన్ అవసరం పడొచ్చు. కాబట్టి బరువు తగ్గాలని ఎక్కడో చదివినది, విన్నది, ఎవరో పాటించి ఫలితం పొందిన డైట్ ప్లాన్‌ను అవగాహన లేకుండా అనుసరించటం సరి కాదు. అన్నిటి కంటే ముందు శరీర రుగ్మతల ఆధారంగా, వాడుకలో ఉన్న రకరకాల డైట్ ప్లాన్‌లు, వాటి పనితీరు, ఆ ప్లాన్‌లో తీసుకోవలసిన, తీసుకోకూడని పదార్థాల మీద అవగాహన ఏర్పరుచుకోవాలి. మరీ ముఖ్యంగా వైద్యుల పర్యవేక్షణలో, వారి సూచనల మేరకు డైట్ ప్లాన్‌ను అనుసరించాలి. రకరకాల డైట్ ప్లాన్స్, వాటి పనితీరు, అనుసరించే విధానాలు ఏవంటే....

అట్కిన్స్ డైట్

ఇది కీటోజెనిక్ డైట్‌కు ముందు వాడుకలో ఉన్న డైట్ ప్లాన్. డాక్టర్ రాబర్ట్. సి. అట్కిన్స్ అనే వైద్యుడు 1972లో ప్రతిపాదించిన డైట్ ప్లాన్ ఇది. పిండి పదార్థాలు, కొవ్వులు...మన శక్తి ఇంధనాలు. తక్కువ కొవ్వులు, ఎక్కువ పిండి పదార్థాలు ఉన్న ఆహారం తింటే, వాడుకోగా మిగిలిన పిండి పదార్థాలను శరీరం కొవ్వు రూపంలో నిల్వ ఉంచుకుంటుంది. అట్కిన్స్ డైట్ లక్ష్యం దీన్ని నియంత్రించటమే! పిండి పదార్థాలను తగ్గించటం ద్వారా చక్కెరలకు బదులుగా శరీరంలో పేరుకున్న కొవ్వును శక్తిగా ఉపయోగించటమే అట్కిన్స్ డైట్ లక్ష్యం.

పోషకాల నిష్పత్తి: 80% కొవ్వులు, 10% పిండి పదార్థాలు, 10% కొవ్వులు.

మాంసకృత్తులు: మాంసం, పౌల్ట్రీ చేపలు, గుడ్లు, రొయ్యలు, సోయా ఉత్పత్తులు

కొవ్వులు: వెన్న, చీజ్, కొబ్బరి నూనె

పిండి పదార్థాలు: కూరగాయల నుంచి వచ్చిన కార్బోహైడ్రేట్లు

మాంసకృత్తులతో కొవ్వుకు చెక్: పిండి పదార్థాలు తీసుకుంటే వాటిని శక్తిగా మార్చటం కోసం ఎక్కువ మొత్తంలో ఇన్సులిన్ అవసరం అవుతుంది. కానీ, మాంసకృత్తులకు అంత పరిమాణంలో ఇన్సులిన్ అవసరం ఉండదు. ఇక కొవ్వుకు కూడా ఇన్సులిన్ అవసరం ఉండదు. కాబట్టి అట్కిన్స్ డైట్‌లో ప్రొటీన్స్ ఎక్కువగా ఉంటాయి కాబట్టి కొద్దిగానే ఇన్సులిన్ ఉత్పత్తి అవుతుంది. దాంతో శరీరంలో కొవ్వు నిల్వ ఉండకపోగా, నిల్వ ఉన్న కొవ్వు శక్తిగా ఉపయోగపడుతుంది. దాంతో అధిక బరువు తగ్గటం మొదలవుతుంది.

కీటోజెనిక్ డైట్

లక్ష్యం: పిండిపదార్థాలకు బదులుగా, నిల్వ ఉండిపోయిన నిరర్థకమైన కొవ్వును శక్తిగా మార్చుకునేలా శరీరాన్ని ప్రేరేపించడమే కీటోజెనిక్ డైట్ లక్ష్యం. ఈ క్రమంలో, శక్తి కోసం తగినంత గ్లూకోజ్ లేనప్పుడు, మన శరీరం... తనలో నిల్వ ఉన్న కొవ్వును కరిగించుకుంటుంది. ఈ క్రమంలో 'కీటోన్స్' అనే యాసిడ్లు ఉత్పత్తవుతాయి. ఇవి మూత్రం ద్వారా వెళ్లిపోతాయి. మూత్రంలో కీటోన్స్ కనిపిస్తే, మన శరీరం నిల్వ ఉన్న కొవ్వును కరిగించుకుంటోందని అర్థం.

పోషకాల నిష్పత్తి: 60% కొవ్వులు, 35% మాంసకృత్తులు, 5% పిండి పదార్థాలు.

కొవ్వులు: కొబ్బరి నూనె, నెయ్యి, వెన్న, ఆలివ్ ఆయిల్ (తగుపాళ్లలో)

మాంసకృత్తులు: తోలు తీసిన కోడి మాంసం, మాంసం, చేపలు, గుడ్లు (పూర్తి), పన్నీర్, సోయా గ్రాన్యూల్స్, నగ్గెట్స్, టోఫూ (సోయా జున్ను)

పిండి పదార్థాలు: ఉల్లిపాయలు, టమేటాలు, బ్రోకోలీ, లెట్యూస్, కూరగాయలు (దుంపలు మినహా)

కొవ్వును కొవ్వుతోనే కరిగించాలి : బయటి నుంచి శరీరానికి ఆహారం ద్వారా 60% కొవ్వును ఇస్తున్నప్పుడు, శరీరంలో చక్కెరలను శక్తిగా మార్చే ఇన్సులిన్ ఉత్పత్తి కాదు. దాంతో శక్తి కోసం శరీరం నిల్వ ఉండిపోయిన కొవ్వు మీద ఆధారపడుతుంది. ఫలితంగా కొవ్వు కరగటం మొదలుపెడుతుంది. అయితే, తింటున్న కొవ్వు శరీరంలో పేరుకుపోదా? అనే అనుమానం రావొచ్చు. కానీ కీటోజెనిక్ డైట్‌లో తీసుకునే కొవ్వులన్నీ సింపుల్, మీడియం చైన్ ఫ్యాట్స్. ఇవి తీసుకున్న వెంటనే జీర్ణమై రక్తంలో కలిసిపోయే తత్వం కలిగినవి. కాబట్టి శరీరంలో పేరుకుపోతాయనే భయం అవసరం లేదు. ఇతర నూనెలు, కొవ్వు పదార్థాల్లో ఉండేవి లాంగ్ చైన్ ఫ్యాటీ యాసిడ్లు. వీటిలో శరీరంలోకి చేరే కొవ్వు కరగకుండా నిల్వ ఉండిపోతుంది. అలాగే కూరగాయలు ఉడికించి తినటం తప్పనిసరి. మాంసకృత్తులు ఎక్కువ మోతాదులో ఉంటాయి కాబట్టి తగుపాళ్లలో కూరగాయలు తినకపోతే మలబద్ధకం సమస్య తలెత్తుతుంది.

ఎంత కాలం?: కనీసం 3 నుంచి 6 నెలలపాటు అనుసరించవలసి ఉంటుంది. అయితే, మార్బిడ్ ఒబేస్, నార్మల్ ఒబేస్, అధిక బరువు...వీటిలో రకాన్ని బట్టి వ్యక్తుల కీటోజెనిక్ డైట్ కాల పరిమితిని వైద్యులు నిర్ణయిస్తారు. అనుకున్న బరువుకు చేరుకున్న తర్వాత డైట్ ప్లాన్‌లోని పోషకాల నిష్పత్తిని మళ్లీ మార్చవలసి ఉంటుంది.

వేగన్ డైట్

మాంసాహారం మినహా పూర్తి శాకాహారంతోనే బరువు తగ్గించటమే వేగన్ డైట్ లక్ష్యం. దీన్లో మాంసకృత్తులను రాజ్మా, సెనగపప్పు, పన్నీర్ మొదలైన పదార్థాల ద్వారా పొందే పద్ధతి ఉంటుంది. అన్ని రకాల ఆకుకూరలు, కాయగూరలతోపాటు, మాంసకృత్తులను అందించే పప్పులు, ధాన్యాలు ఈ డైట్‌లో ఉంటాయి.

పోషకాల నిష్పత్తి: మాంసకృత్తులు 40%, పిండి పదార్థాలు, కొవ్వులు - చెరో 30%.

మాంసకృత్తులు: కందిపప్పు, మినప్పప్పు, ఇతరత్రా పప్పు దినుసులు, పొట్టు తీయని ధాన్యాలు, నట్స్, సీడ్స్, టోఫు

కొవ్వులు: ఆలివ్, కనోలా నూనెలు, అవకాడో, నట్స్, సీడ్స్, వెన్న.

పిండి పదార్థాలు: బ్రెడ్, బార్లీ, కినోవా, ముదురు రంగు కూరగాయలు

పాలియో డైట్

ఇది కీటోజెనిక్ డైట్ లాంటిదే! కాకపోతే దీన్లో పళ్లు కూడా ఉంటాయి. పూర్తి వృక్షసంబంధ పదార్థాలు మాత్రమే తినడం ద్వారా శరీరంలో పేరుకున్న అదనపు కొవ్వును కరిగించటమే పాలియో డైట్ లక్ష్యం. మన పూర్వీకులు వేటాడి తెచ్చుకున్న జంతు మాంసం, తమకు అందుబాటులో ఉన్న పళ్లు, కూరగాయలు తిన్నట్టే, అదే విధమైన ఆహారం తీసుకోవాలి.

పోషకాల నిష్పత్తి: ఇది ప్రిమిటివ్ డైట్. కాబట్టి ఏ ఆహారం అందుబాటులో ఉంటే అవే తినాలి కాబట్టి ఈ డైట్‌లో పోషకాల నిష్పత్తికి లెక్కలు ఉండవు.

సాధారణ బరువు కంటే కొద్దిగా ఎక్కువ బరువు పెరిగిన వాళ్లకు, కీటోజెనిక్ డైట్ అనుసరించలేని వాళ్లకు అనువైన డైట్ ప్లాన్ ఇది. అయితే వీళ్లకు మధుమేహం ఉండకూడదు.

ఎవరైనా, ఎప్పుడైనా, ఎలాగైనా డైట్ చేయొచ్చు అనుకుంటే పొరపాటు. డైటింగ్‌కు ఓ పద్ధతి ఉంటుంది. ఏ ఇద్దరు వ్యక్తులూ ఒకేలా ఉండనట్టే, ఏ ఇద్దరి శరీర తత్వాలు, అవి స్పందించే తీరులూ ఒకేలా ఉండవు. అలాగే శరీర జీవక్రియల్లో కూడా తేడాలుంటాయి. కొందరు ఎంత చక్కెరలు తిన్నా బరువు పెరగరు. ఇంకొందరు కొద్దిపాటి చక్కెరకే బరువు పెరిగిపోతారు. మరీ ముఖ్యంగా, మన శరీరంలో ఎలాంటి రుగ్మతలు దాగున్నాయో వైద్య పరీక్షలు చేసేవరకూ తెలియదు. శరీరానికి సంబంధించి ఇంత క్లిష్టమైన వ్యవహారాలు ఉన్నప్పుడు, ఎక్కడో చదివిన, విన్న, చూసిన డైట్ ప్లాన్‌ను అనుసరించకూడదు. అధిక బరువు తగ్గించకోవటం కోసం డైట్ ప్లాన్ ఎంచుకోవాలనుకుంటే, అనుభవజ్ఞులైన వైద్యుల్ని, పోషకాహార నిపుణుల్ని సంప్రతించాల్సిందే! వారి పర్యవేక్షణలో పరీక్షలు చేయించుకుని, ఫలితాలు, రుగ్మతలు, శరీర తత్వాల ఆధారంగా వాళ్లు సూచించిన డైట్ ప్లాన్ అనుసరించాలి. అప్పుడే శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. ఆరోగ్యం చెక్కు చెదరకుండా సురక్షితమైన పద్ధతిలో, అధిక బరువును తగ్గించుకోగలుగుతాం.

ఎవరికి అనుకూలం...ఎవరికి ప్రతికూలం

మెటబాలిక్ డిజార్డర్ (థైరాయిడ్, మధుమేహం) ఉన్నవాళ్లు, స్థూలకాయులు, ఏ వయసువారైనా ఏ డైట్ ప్లాన్‌నైనా అనుసరించవచ్చు.

అయితే, మూత్రపిండాల్లో రాళ్లు, మూత్రపిండాల పనితీరు దెబ్బతిన్నవాళ్లు, గర్భిణులు, పిల్లలకు పాలిస్తున్న తల్లులు... డైట్ ప్లాన్స్ అనుసరించటం శ్రేయస్కరం కాదు.

డాక్టర్ ఎ. ఉషశ్రీ

న్యూట్రిషియనిస్ట్, కేర్ హాస్పిటల్స్, బంజారాహిల్స్, హైదరాబాద్

డైటింగ్...వైద్యుల పర్యవేక్షణలోనే!

ఒకరికి సత్ఫలితాన్నిచ్చిన డైట్ ప్లాన్ వేరొకరికి ప్రతికూల ఫలితాన్నివ్వొచ్చు. అన్నిటికంటే ముఖ్యంగా పిండిపదార్థాలు, కొవ్వులు, మాంసకృత్తులు, విటమిన్లు, ఖనిజ లవణాలు అంటే ఏంటి? అవి ఏయే పదార్థాల్లో ఉంటాయి? సమతులాహారంలో ఈ పోషకాల పరిమాణాల్ని ఎలా లెక్కించాలి? అనే విషయాల మీద అవగాహన ఉండాలి. అలాగే ఎలాంటి డైట్ ప్లాన్ పాటించాలని నిర్ణయించుకున్నా, అప్పటివరకూ ఒక రోజుకి మన శరీరానికి అందిస్తున్న క్యాలరీలెన్ని? వాటిలో ఏ రకమైన పదార్థాల వల్ల శరీరంలో కొవ్వు పేరుకుపోతోంది? వ్యాయామంతో ఎన్ని క్యాలరీలు ఖర్చవుతున్నాయి? వీటిన్నిటి లెక్క తెలిసి ఉండాలి. అలాగే శరీర రుగ్మతలు, తీసుకుంటున్న చికిత్సలు కూడా పరిగణనలోకి తీసుకోవాలి. వీటన్నిటి మీద అవగాహన ఏర్పరుచుకుంటే సరిపోదు.


కొన్ని పరీక్షల ద్వారా బాడీ మాస్ ఇండెక్స్ సహాయంతో, ఒబేస్, సూపర్ ఒబేసలలో ఏ కోవకు చెందిన వారో తెలుసుకోవాలి. మధుమేహులు, మూత్ర పిండాల సమస్యలున్నవాళ్లైతే అందుకు తగ్గట్టుగా డైట్ ప్లాన్‌లో మార్పులు కూడా చేసుకోవాలి. ఇవన్నీ తెలియాలంటే, ఎలాంటి డైట్ ప్లాన్ అనుసరించాలనుకున్నా, ముందుగా వైద్యుల్ని కలవాలి. వారి పర్యవేక్షణలో, వారి సూచన మేరకు పరీక్షలు చేయించుకుని డైట్ ప్లాన్ అనుసరించాలి. డైట్ చేస్తున్నంతకాలం క్రమం తప్పకుండా వైద్యుల్ని కలుస్తూ శరీరావసరాలకు తగ్గట్టు డైట్ ప్లాన్‌లో మార్పులు, చేర్పులు చేసుకుంటూ ఉండాలి. ఇలా వైద్యుల సహాయంతో, వారి సూచనలు క్రమం తప్పకుండా పాటిస్తూ అనుసరించగలిగితే ఎలాంటి డైట్ ప్లాన్‌తోనైనా అధిక బరువు తగ్గించుకోవచ్చు.

డాక్టర్ పి.వి. సత్యన్నారాయణ

సిటి సర్జన్, కేర్ హాస్పిటల్స్, బంజారాహిల్స్, హైదరాబాద్.

# కొత్త ట్యాలెంటుకు రానా బిగ్ సపోర్ట్

ఇన్నోవేటివ్ ఐడియాలతో తన వద్దకు వచ్చే దర్శకరచయితలకు అవకాశాలిచ్చేందుకు తాను సిద్ధంగా ఉన్నానని దగ్గుబాటి రానా ఇంతకు ముందే ప్రకటించారు. అందుకు తగ్గట్టే వెంకటేష్ మహా సహా చాలా మంది నవతరం దర్శకుల కథల్ని ఓకే చేశారు. ప్రస్తుతం వేణు ఉడుగులతో విరాటపర్వం ఈ కోవకే చెందుతోంది. మునుముందు పలు వెబ్ సిరీస్ లలోనూ రానా నవతరానికి అవకాశం కల్పించనున్నారు. కేవలం ఒకరిద్దరికే కాదు క్రియేటివ్ కంటెంట్‌తో వచ్చే ఏ నవతరం ప్రతిభావంతుడికైనా అవకాశం ఇచ్చేందుకు తాను సిద్ధంగా ఉన్నానని రానా తాజాగా సౌత్ బే ప్రమోషన్‌లో వ్యాఖ్యానించారు.



సౌత్ బే పేరుతో రానా ఓ యూట్యూబ్ చానెల్ ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ చానెల్ ద్వారా సెలబ్రిటీల ఇంటర్వ్యూలతో పాటు వర్తమాన విషయాలపై తన అభిప్రాయాలు తెలియజేస్తున్నారు. ప్రఖ్యాత మ్యూజిక్ లేబుల్ తో ఒప్పందం కుదుర్చుకుని సంగీత ప్రపంచంలో కొత్త దారికోసం ప్రయత్నిస్తున్నామని రానా అన్నారు. రచన.. దర్శకత్వం.. సంగీతం.. యానిమేషన్ ఇలా పలురకాల విభాగాల్లో మెరికల్లాంటి ప్రతిభావంతులకు రానా సహా పలువురు అగ్ర నిర్మాతలు టాలీవుడ్‌లో అవకా శాలు కల్పిస్తున్నారు. ఈ విషయంలో ఎలాంటి భేషజం లేకుండా వారిని కలిస్తే ప్రతిభకు అవకాశాల పరంగా ఆస్కారం దొరుకుతుందనడంలో సందేహమేం లేదు. మహమ్మారీ క్రైసిస్ కాలంలో తెలుగు సినిమా కంటెంట్ మారింది. బుల్లితెర ఓటీటీ కంటెంట్‌ని పరిశీలిస్తే ప్రయోగాత్మకతకు తెలుగు నాటా ఆస్కారం పెరిగిందని అర్థమవుతోంది. ప్రతిదీ ఇన్నోవేటివ్‌గా ఉండాలి. నిరూపించుకునే కసితో వస్తే కచ్చితంగా అవకాశం దక్కడం కష్టమేమీ కాదు.


# బోయపాటి-బాలయ్య అప్డేట్లో లేరుగా..!



లాక్ డౌన్ ముగిసింది.. సినిమా షూటింగులకు పర్మిషన్ వచ్చింది.. ఆ తర్వాత థియేటర్ల ఓపెన్ కూ అనుమతి లభించింది.. కొత్త సంవత్సరంలో సినిమాలు వరుసగా టాకీసులకు క్యూ కడుతున్నాయి. ఆల్రెడీ షూట్‌లో ఉన్నవి శరవేగంగా దూసుకెళ్తున్నాయి. కొత్తవి సెట్స్ మీదకు వచ్చేస్తున్నాయి. కానీ.. బాలయ్య-బోయపాటి కాంబోలో రూపొందుతున్న బీబీ-3 మాత్రం అప్డేట్లో లేదు. ఈ సంక్రాంతికి నాలుగు సినిమాలు బాక్సాఫీస్ రేసులో నిలిచాయి. ఇక కొత్త సినిమాల కబుర్లు చాలానే వినిపిస్తున్నాయి. ఫస్ట్ లుక్లు టీజర్లు అంటూ దుమ్ము లేపుతున్నాయి. మరోవైపు థియేటర్లలో ప్రేక్షకుల సందడి వేగం పుంజుకుంటోంది. దీంతో పలు సినిమాల మేకర్స్ ముందుగానే మేల్కొని సమ్మర్ సీజన్లో కర్చీఫ్లు వేసేస్తున్నారు. ఆ జాబితాలో చాలా సినిమాలే ఉన్నాయి. పవర్ స్టార్ వకీల్ సాబ్ మెగాస్టార్ ఆచార్య రెబల్ స్టార్ రాధేశ్యామ్ వంటి భారీ చిత్రాలతోపాటు రంగ్ దె టక్ జగదీష్ అరణ్య లాంటి మీడియం రేంజ్ సినిమాలు కూడా వేసవిపై లుక్కేశాయి. వీటి రిలీజ్ డేట్లపై ఓ అంచనా కూడా వచ్చేసింది. ఈ సినిమాల గురించి తరచుగా ఏదో ఒక వార్త వినిపిస్తూనే ఉంది. 'వకీల్ సాబ్' 'రాధేశ్యామ్' టీజర్ కూడా అతి త్వరలోనే వస్తాయంటున్నారు. కానీ.. బాలయ్య చిత్రం గురించే ఏ సమాచారమూ తెలియట్లేదు. వాస్తవానికి ఇప్పుడు సెట్స్ మీద ఉన్న పూర్తయిన సినిమాలన్నింటి గురించి ఏదో ఒక అప్ డేట్ వినిపిస్తూనే ఉంది. మీడియాలో లేదా సోషల్ మీడియాలో డిస్కషన్ నడుస్తోంది. బీబీ-3 గురించి మాత్రం సౌండ్ లేదు. గత ఏడాది బాలయ్య పుట్టిన రోజున టీజర్ వదిలారు. ఆ తర్వాత ఇప్పటి వరకూ పెద్దగా అప్ డేట్ లేదు. టైటిల్ ఫస్ట్ లుక్ గురించిన చర్చ కూడా జరగట్లేదు. బీబీ-3 టీజర్ రిలీజ్ చేశారంటే అప్పటికే దాదాపు సగం పైనే షూట్ పూర్తయి ఉండాలి. లాక్ డౌన్ ఎత్తేసిన తర్వాత షూటింగులు మొదలై నాలుగు నెలలవుతోంది. అంటే.. ఈ పాటికే షూట్ చివరి దశలో ఉండాలి. కానీ.. ఏమైందనేది తెలియట్లేదు. ఇప్పటి వరకూ సినిమా గురించి ఎలాంటి అప్డేట్ కూడా రాలేదు. ఒకవేళ వేసవికి రిలీజ్ ప్లాన్ చేస్తే.. ఆ మేరకు అధికారిక ప్రకటన చేయాల్సిందే. ఈ పాటికే అనౌన్స్ చేసి సినిమాను ప్రమోట్ చేసేవారు. కానీ.. ఇప్పటి వరకూ అలాంటి ఛాయలు కనిపించట్లేదు. ఎందుకిలా చేస్తున్నారని ఫ్యాన్స్ హర్ట్ అవుతున్నారు. అన్ని సినిమాలూ చకచకా దూసుకెళ్తుంటే బాలయ్య సినిమా గురించి కనీసం సమాచారం లేదని దిగులు చెందుతున్నారు. అసలు ఈ సినిమా షూటింగ్ జరుగుతోందా..? అది ఏ దశలో ఉంది అనేది కూడా తెలియట్లేదు. మరి ఇది వ్యూహాత్మక మౌనమా? లేక మరేదైనా కారణమా? అనేది కూడా అర్థం కావట్లేదు. బోయపాటీ.. బాలయ్య ఫ్యాన్స్ బాధ ఆలకించు ఓసారి.

# మెంటలెక్కించిన ఇల్లీ బేబి లేటెస్ట్ సెల్ఫీ

ఇలియానా డి క్రజ్ వ్యక్తిగత వృత్తిగత జీవితంలో డైలమా గురించి తెలిసినదే. ఇంతకుముందు ప్రియుడు ఆండ్రూ నీబోన్ నుంచి బ్రేకప్ అయ్యాక ఫ్రస్టేషన్‌లో బాగా బొద్దెక్కింది. ఆ తర్వాత ఆ అధికబరువును తగ్గించుకునేందుకు చాలా శ్రమించాల్సి వచ్చింది. బొద్దుతనం వల్ల బాలీవుడ్‌లో ఆఫర్లను కోల్పోయి కెరీర్ పరంగా ఖాళీ అయ్యింది. ఆ క్రమంలోనే దీనిపై ఎంతో విచారించిన ఇల్లీ నిరంతరం జిమ్‌కి అంకితమై.. ఆపై రెగ్యులర్ గా యోగ మెడిటేషన్ సాధనతో ఇప్పటికి సన్నజాజి రూపానికి తిరిగి షిఫ్టయ్యింది. ఇటీవల ఇలియానా జిమ్ లో శ్రమిస్తున్న ఫోటోలు ఇన్ స్టాలో షేర్ చేయగా అవన్నీ యూత్ లో వైరల్ అయ్యాయి. ఇలియానా సన్నజాజి నడుముతో పాటు నాభి సొగసులపైనా యువతరంలో వాడి వేడిగా చర్చ సాగింది. జీరో డిగ్రీల నుంచి 360 డిగ్రీల కోణంలో ఇల్లీ సెల్ఫీ ట్రీట్ ఇప్పటికీ కొనసాగుతోంది. తాజాగా ఇలియానా మరో హాట్ఫీని షేర్ చేసింది. ఈసారి యోగా మ్యాట్ సమీపంలో నిలుచుని ఇదిగో ఇలా సెల్ఫీ దిగింది. వైట్ అండ్ వైట్ టాప్ లో దేహశిరుల్ని ఎలివేట్ చేసింది. ఫిట్ గా ఉండేందుకు ప్రయత్నిస్తున్నా.. మామా ఫోర్చుగీస్ బ్రెడ్ ని రెడీ చేసింది అంటూ తన డైట్ గురించి ఇల్లీ బేబి ప్రస్థావించింది. రెగ్యులర్ గా హార్డ్ కోర్ కార్డియోవాస్కులర్ జిమ్మింగ్.. యోగాతోనే ఈ రూపం సాధ్యం. దీనికోసం ఇల్లీ చాలా కమిట్ మెంట్ తో శ్రమించిందని అర్థమవుతోంది. ఇలియానా నటిస్తున్న తాజా చిత్రం ది బిగ్ బుల్ త్వరలో రిలీజ్ కి రానుంది. అభిషేక్ బచ్చన్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రానికి అజయ్ దేవగన్ నిర్మాత.




# యాంకర్ అనసూయ అక్కడికి కూడా వెళ్తోందటగా..!

ప్రస్తుతం స్మాల్ స్క్రీన్ ను ఏలుతున్న యాంకర్లలో ముందువరసలో ఉంటుంది హాట్ బ్యూటీ అనసూయ. అందంతోపాటు అద్భుతమైన టాలెంట్ ఈ అమ్మడి సొంతం. తన టాలెంట్ తో టెలివిజన్ స్క్రీన్ పై సత్తాచాటిన అనసూయ.. ఆ తర్వాత వెండితెరపైనా తన టాలెంట్ చూపిస్తోంది. తెలుగులో 'సోగ్గాడే చిన్ని నాయన' 'క్షణం' 'రంగస్థలం' 'యాత్ర' 'కథనం' వంటి సినిమాల్లో నటించిన రంగమ్మత్త.. ఇతర భాషల్లోనూ తెరంగేట్రం చేయబోతోంది. తమిళ స్టార్ విజయ్ సేతుపతి హీరోగా నటిస్తున్న మూవీ ద్వారా కోలీవుడ్ లోకి అడుగు పెడుతోంది అనసూయ. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ షూట్ లో చేరింది అనూ. కాగా.. త్వరలో మలయాళంలోనూ అరంగేట్రం చేయబోతోందట అనసూయ! మలయాళం సూపర్ స్టార్ మమ్ముట్టి నటిస్తున్న మూవీలో ఓ కీలక పాత్ర కోసం అనసూయను సంప్రదించారట మేకర్స్. దీనికి వెంటనే ఓకే చెప్పేసిన అనసూయ.. సైన్ చేసినట్లు కూడా తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో అధికారికంగా వెలువడనున్నాయి. అయితే.. మమ్ముట్టీ అనసూయ ఇదివరకే కలిసి నటించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి బయోపిక్ 'యాత్ర' సినిమాలో వైఎస్ పాత్రలో మమ్ముట్టి నటించిన విషయం తెలిసిందే. ఈ చిత్రంలో అనసూయ కూడా యాక్ట్ చేసింది. ఇప్పుడు మరోసారి వీరిద్దరూ కలిసి నటించబోతున్నారు.



# 'రెడ్' టికెట్ ట్రోలింగ్ పై స్పందించిన రామ్..!



ఎనర్జిటిక్ హీరో రామ్ నటించిన తాజా చిత్రం "రెడ్" ఈ సంక్రాంతి సందర్భంగా విడుదలకానున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్ స్పీడ్ పెంచిన చిత్ర యూనిట్ ప్రీ రిలీజ్ ఈవెంట్ ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హీరో రామ్ తో పాటు హీరోయిన్లు మాళవిక శర్మ - అమృత అయ్యర్ - నివేత పేతురాజ్.. దర్శకుడు కిషోర్ తిరుమల - నిర్మాత స్రవంతి రవి కిషోర్ హాజరయ్యారు. దీనికి త్రివిక్రమ్ శ్రీనివాస్ అతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా చిత్ర బృందం త్రివిక్రమ్ చేతుల మీదుగా 'స్టే సేఫ్ - సేవ్ సినిమా' అని రాసి ఉన్న ఒక పెద్ద టికెట్ ని రిలీజ్ చేశారు. అయితే ఇప్పుడు ఇదే సోషల్ మీడియాలో 'రెడ్' సినిమాపై ట్రోల్స్ చేయడానికి అవకాశం కల్పించింది. ఎందుకంటే ఆ టికెట్ పై 'రెడ్' స్టిక్కర్ వేసినప్పటికీ రిలీజ్ డేట్ మాత్రం 'జనవరి 14'కి బదులుగా 'జనవరి 9' అని రాసి ఉంది. అది 'క్రాక్' సినిమా రిలీజ్ డేట్ అనే సంగతి తెలిసిందే. దీంతో'క్రాక్' ఈవెంట్ లో రిలీజ్ చేసిన టికెట్ పై ఇప్పుడు 'రెడ్' పేరు మార్చినట్లు తెలుస్తోంది. దీంతో సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ట్రోల్ చేస్తున్నారు. చిత్ర యూనిట్ - ఈవెంట్ ఆర్గనైజర్స్ పై మీమ్స్ క్రియేట్ కామెంట్స్ పెడుతున్నారు. ఈ నేపథ్యంలో ట్రోలింగ్ పై రామ్ పోతినేని ట్విట్టర్ వేదికగా స్పందించారు. "అప్పుడప్పుడు తప్పులు జరుగుతాయి.. ఏం పర్వాలేదు" అని ట్వీట్ చేశాడు రామ్.

# రెడ్ వేదికపై గుండె కొల్లగొట్టిన పింక్ చీర



ఎనర్జిటిక్ స్టార్ రామ్ కథానాయకుడిగా నటించిన తాజా చిత్రం రెడ్. నివేద పెథురాజ్-మాళవిక శర్మ కథానాయికలు. కిషోర్ తిరుమల దర్శకుడు. స్రవంతి రవి కిషోర్ ఈ చిత్రాన్ని నిర్మించారు. రామ్ ద్విపాత్రాభినయం చేసిన ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 14న తెలుగు రాష్ట్రాలు సహా ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతోంది. తాజాగా ప్రీరిలీజ్ ఈవెంట్ లో చిత్రబృందం సందడి చేసింది. ఈ వేదికపై ఇద్దరు నాయికలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. భామామణుల్లో నివేద రెడ్ డిజైనర్ డ్రెస్ లో కనిపిస్తే.. మాళవిక మాత్రం పింక్ చీరలో గుబులు రేపింది. స్లీవ్ లెస్ బ్లౌజ్ .. సాంప్రదాయక చీర కట్టులో అమ్మడి అందం పదింతలైంది. తొలి నుంచి రెడ్ ప్రమోషన్స్ లో మాళవికనే హైలైట్ గా కనిపిస్తోంది. ఇప్పుడు పింక్ చీరతో గుండె కొల్లగొట్టేసింది. రెడ్ బ్లాక్ బస్టర్ అయితే ఈ అమ్మడికి వరుస గా ఆఫర్లు రావడం ఖాయమే. ఇంతకుముందు డిజాస్టర్ మూవీ నేల టిక్కెట్టులో నటించిన మాళవిక.. ఆ తర్వాత టాలీవుడ్ లో పెద్ద రేంజ్ కెరీర్ కోసం వేచి చూస్తోంది. ఇక నివేద అల వైకుంఠపురములో బ్లాక్ బస్టర్ విజయం సాధించాక.. ఇప్పటికే టాలీవుడ్ లో కెరీర్ పరంగా బిజీ అయిన సంగతి తెలిసిందే.

# బ్యాచిలర్ నుంచి మరో కొత్త పోస్టర్!

అక్కినేని యంగ్ హీరో అఖిల్ కథానాయకుడిగా బొమ్మరిల్లు భాస్కర్ రూపొందిస్తున్న చిత్రం మోస్ట్ ఎలిజబుల్ బ్యాచిలర్. జీఏ2 పిక్చర్స్ పతాకంపై అల్లు అరవింద్, బన్నీ వాసు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో అఖిల్ సరసన పూజా హెగ్డే హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ నెలాఖరుతో ఈ సినిమా షూటింగ్ పూర్తవుతుంది. సంక్రాంతి సందర్భంగా చిత్ర యూనిట్ తాజాగా ఓ కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. అఖిల్, పూజ మధ్య కెమిస్ట్రీ అద్భుతంగా కుదిరింది. పోస్టర్ కలర్‌ఫుల్‌గా ఉంది. ఈ సినిమా వేసవిలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్టు పోస్టర్ ద్వారా ప్రకటించారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్‌కు, మనసా మనసా పాటకు మంచి ఆదరణ లభించింది.



Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed at Unyted Publications from H.no.# 5+-61-3,Rajendra Nagar,Seethampeta,Visakhapatnam-16,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16, Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com